



# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 22 జనవరి 2026 | 16 పేజీలు


**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త**

దక్షిణాది ఆదివాసి కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మల మహా జాతర ఈనెల 28 నుండి 31 వరకు జరగనున్న నేపథ్యంలో బుధవారం మేడారంలో మండే మెలిగే పండగ ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర తొలి ఘట్టాన్ని బుధవారం ఆవిష్కరించింది. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన సాంస్కృతి సాంప్రదా యాలకు ప్రతీకగా గుర్తింపు పొందిన ఈ మహాజాతర ఆదివాసీ సంప్రదా యాల ప్రకారం మండమెలిగే పండుగతో అధికారికంగా బుధవారం ప్రారం భమైంది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు ఇప్పటికే మేడారానికి తరలివస్తున్నారు.

- మేడారంలో మండమెలిగే పండుగ
- వనదేవతల ఆరాధనతో మేడారం జాతర ఆరంభం
- రహస్య ఆచారాల సమాహారమే మండమెలిగే పండుగ
- ముందస్తు మొక్కలతో మేడారంలో భక్తుల రద్దీ..



## తొలి ఘట్టంతో సమ్మక్క-సారలమ్మ

# మహాజాతర

2లో

# ఆదాయానికి మించి ఆస్తులు

## హన్మకొండ అదనపు కలెక్టర్ అరెస్టు

ఏసీబీ ఆకస్మిక దాడులు.. రూ. 7.69 కోట్ల అక్రమ ఆస్తుల గుర్తింపు

పది చోట్ల సోదాలు.. పోలీసుల కస్టడీలో కలెక్టర్ వెంకట్ రెడ్డి


పదవిని అడ్డం పెట్టుకుని దందా? భారీ బంగారం, నగదు స్వాధీనం

అవినీతి నిరోధక శాఖ రికార్డ్ సెర్చ్: 13(1), 13(2) కేసులతో నమోదు

హన్మకొండ బ్యూరో – జనవరి 21 (ప్రభాతవార్త): హన్మకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టినట్లు వచ్చిన తీవ్ర ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) బుధవారం ఉదయం భారీ సోదాలు జరిపి అరెస్టు చేసినట్లు అధికారికంగా వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి పది చోట్ల నిర్వహించిన ఈ సోదాల్లో కలెక్టర్‌కు చెందిన విలాసవంతమైన ఆస్తులు వెలుగులోకి వచ్చాయి.



3లో



### పురపోరుపై

# కాషాయ పార్టీ గురి

మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటేలా ప్రణాళికలు..

బలమైన అభ్యర్థులను బరిలో దింపేలా కసరత్తు..

2లో

పరకాల ప్రభాత వార్త : మున్సిపల్ ఎన్నికలపై భారతీయ జనతా పార్టీ గురి పెట్టింది. ఎన్నికల నిర్వహణ కోసం అధికార యంత్రాంగం ఓటర్ జాబితా తయారీ, పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు తదితర పనుల్లో నిమగ్నమై ఉండడంతో ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణమైనా వెలువడే అవకాశం ఉందన్న ఊహా గానాలు వెలువడుతున్నాయి. ఈసారి ఎలాగైనా పరకాల మున్సిపాలిటీలో సత్తా చాటేందుకు బీజేపీ సిద్ధమవుతోంది. ఎన్నికలకు క్యాడర్ ను సైతం సన్నద్ధం చేస్తోంది. మున్సిపల్ ఎన్నికలపై బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు తోపాటు స్థానికంగా బీజేపీ నాయకులు ప్రత్యేక దృష్టి సారించారు.


### మేడారం మహా జాతర ప్రారంభానికి

# మరో ఏడు రోజులు

## జాతర నిర్వహణలో 50 వేల మంది అధికారులు, సిబ్బంది

హన్మకొండ బ్యూరో. జనవరి 21.(ప్రభాత వార్త)

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుగాంచిన సమ్మక్క, సారలమ్మ జాతర ప్రారంభానికి మరో వారంరోజులు మాత్రమే ఉండడంతో ఈ జాతర ఏవిధమైన ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. జనవరి 28 వ తేదీ నుండి 31 వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జరిగే ఈ జాతరకు దాదాపు కోటిన్నర కు పైగా మంది భక్తులు హాజరవుతారని ప్రభుత్వం అంచనా వేసింది. మేడారం చరిత్రలో గతంలో మరెన్నడూ లేని విధంగా 2026 జాతరకు రూ. 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కేటాయించారు.



2లో

# మేడారంలో మండమెలిగే పండుగ

మొదటిపేజీ తరువాయి

### వనదేవతల ఆరాధనతో జాతర ఆరంభం

సమ్మక్క-సారలమ్మలు కేవలం దేవతలే కాదు.. ఆదివాసీ ఆత్మగౌరవానికి, అణచివేతపై పోరాటానికి ప్రతీకలు. కాకతీయుల కాలంలో అన్యాయ పన్నుల విధింపును ఎదిరించి పోరాడిన గిరిజన వీరమాతలుగా కోయ గిరిజనులు వీరిని ఆరాధిస్తారు. అటువంటి వనదేవతల స్మరణతోనే మేడారం మహాజాతర ప్రారంభమవడం విశేషం.

### మండమెలిగే - రహస్య ఆచారాల సమాహారం.

మేడారం జాతర ప్రారంభానికి ముందు నిర్వహించే అత్యంత పవిత్రమైన, గోప్యమైన ఆచారమే ˇమండమెలిగ్గే పండుగ. ఈ సందర్భంగా మేడారం గ్రామంలోని సమ్మక్క ప్రధాన ఆలయాన్ని, కన్నెపల్లిలోని సారలమ్మ ఆలయాన్ని గిరిజన పూజారులు పవిత్ర జలాలతో శుద్ధి చేస్తారు. తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక పూజలు, మంత్రోచ్చారణలతో ఆలయాలను శుద్ధి చేస్తారు. ఈ సమయంలో సామాన్య భక్తులకు ఆలయ పరిసరాల్లోకి ప్రవేశం అనుమతించరు.డోలు, తాళాల మధ్య పూజారులు గ్రామ వీధుల్లో సంచరిస్తూ పచ్చని తోరణాలు కడతారు. ఈ దృశ్యం మేడారం అడవులను ఆధ్యాత్మిక వైభవంతో నింపుతుంది. పూజారులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సమ్మక్క-సారలమ్మ ఆలయాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. జాతర ముగిసే వరకు సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య, కన్నెపల్లిలో సారలమ్మ ప్రధాన పూజారి కాకా సారయ్యలు అత్యంత నిష్ఠతో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.మేడారం గద్దెల వద్ద తల్లుల సన్నిధిలో పూజారులు రాత్రంతా గద్దెల వద్ద అలికి, ముగ్గులు వేసి, పసుపు కుంకుమలతో దూపదీప నైవేద్యాలతో రహస్య పూజలు నిర్వహిస్తారు.

### కోయ గిరిజనుల కఠిన నియమాలు..

నేటి నుంచి జాతర ముగిసే వరకు కోయ గిరిజన పూజారులు కఠినమైన నియమాలు పాటిస్తారు. మాంసాహారం, మద్యం పూర్తిగా నిషేధం. ప్రత్యేక వస్త్రధారణతో, నియమబద్ధ జీవనంతో పూజలు నిర్వహిస్తారు. ఈ ఆచారాలు జాతర పవిత్రతకు ప్రతీకగా నిలుస్తాయి.

### ముందస్తు మొక్కలతో మేడారంలో భక్తుల రద్దీ..

మహాజాతర ఇంకా పూర్తిగా ఊపందుకోకముందే భక్తులు భారీగా మేడారానికి చేరుకుంటున్నారు. జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. తమ మొక్కులు చెల్లించేందుకు బెల్లం (బంగారం)తో పాటు కొబ్బరికాయలు, చీరలు సమర్పించేందుకు భక్తులు సిద్ధమయ్యారు. బుధవారం సుమారు 80 వేల మంది భక్తులు వనదేవతలను దర్శించుకున్నారు.

### ఆర్టీసీ ప్రత్యేక రవాణా ఏర్పాట్లు

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసింది. జనవరి 25 నుంచి 31 వరకు 3,495 ప్రత్యేక బస్సులు నడపనుంది. సాధారణ ఛార్జీలపై 50 శాతం అదనపు ఛార్జీలు విధించినప్పటికీ భక్తుల సంఖ్య పెరుగుతూనే ఉంది. హన్మకొండ, వరంగల్, కరీంనగర్, ఖమ్మం, హైదరాబాద్ సహా ప్రధాన కేంద్రాల నుంచి ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉన్నాయి.

### మహాజాతర కీలక ఘట్టాలు

**మొదటి రోజు:** కన్నెపల్లి నుంచి సారలమ్మ గద్దెకు రాక

**రెండో రోజు:** చిలుకలగుట్ట నుంచి కుంకుమ భరిణె రూపంలో సమ్మక్క రాక

**మూడో రోజు:** గద్దెలపై అమ్మవార్లిద్దరూ కొలువుదీరి లక్షలాది భక్తులకు దర్శనం

**నాల్గో రోజు:** వనప్రవేశంతో మహాజాతర ముగింపు

### పోలీసు, పరిపాలనా చర్యలు

భక్తుల భద్రత కోసం ములుగు-మేడారం మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో చిన్నపిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పవిత్రమైన జంపన్న వాగు, మేడారం పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో భక్తులు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

### విశ్వాసం... వనసాంప్రదాయాల సంగమం.

సమ్మక్క-సారలమ్మ మహాజాతర కేవలం ఆధ్యాత్మిక వేడుక మాత్రమే కాదు.. గిరిజన సంస్కృతి, ప్రకృతి ఆరాధన, సామాజిక సమానత్వానికి ప్రతీక. లక్షలాది మంది భక్తుల విశ్వాసంతో మేడారం అడవులు మరోసారి దివ్యకాంతులతో వెలిగిపోనున్నాయి.






గ్రామ దేవతకు జలాభిషేకం చేస్తున్న పూజారులు , మామిడి తోరణాలు కట్టిన పూజారులు, సాంబ్రాణి తో ధూపం వేస్తున్న పూజారులు





కన్నెపల్లిలో అవిరెండ్లకు పసుపు కుంకుమలు పూస్తున్న మహిళా పూజారులు, సమ్మక్క తల్లి గద్దెల వద్ద పోటెత్తిన భక్తులు, సమ్మక్క పూజలు చేస్తున్న పూజారులు.



# పురపోరుపై కాషాయ పార్టీ గురి

మొదటిపేజీ తరువాయి

ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో పరకాల పట్టణంలో స్థానిక నాయకులు, ఆశావాహులతో కలిసి సమీక్ష సమావేశం కూడా నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వైఖరిపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఆయా వార్డులవారీగా క్యాడర్ ను సమాయత్తం చేస్తున్నారు. మున్సిపల్ లోని మొత్తం 22 వార్డులలో బీజేపీ పోటి చేసేందుకు సన్నద్ధం అవుతుంది. గెలుపు గుర్రాలకి టికెట్లు కేటాయిస్తామని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి..

### మెజార్టీ స్థానాలలో గెలుపే లక్ష్యం

పరకాల మునిసిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో గట్టి పోటీ ఇచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. 22 వార్డులలో బలమైన అభ్యర్థులను బరిలో దింపి సత్తా చాటేలా ప్రణాళిక రచిస్తుంది. 2020 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో 5స్థానాల్లో ఉన్న బీజేపీ “ ప్రస్తుతం మెజార్టీ స్థానాలను తమ ఖాతాల్లో వేసుకోవడానికి ప్రయత్నిస్తోంది. 22 వార్డులలో మెజార్టీ స్థానాలు గెలిచి చైర్మన్ పీఠం దక్కించుకోవాలని బీజేపీ ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తుంది.

### కేంద్ర ప్రభుత్వ పథకాలే ప్రచార అస్త్రాలు

మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తమ ప్రచార అస్త్రాలను సిద్ధం చేసుకుంటుంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రచార అస్త్రాలుగా వినియోగించుకుంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చరిష్మా పనిచేసేలా ప్రయత్నాలు చేస్తోంది. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి మెరుగైన ఓట్లు లభించడం మున్సిపల్ ఎన్నికల్లో తమకు సానుకూల అంశమని పార్టీ నేతలు పేర్కొంటున్నారు. జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో సైతం పోటీచేసినా ప్రతి గ్రామంలో బీజేపీకి వచ్చాయి. ఇదే ఊపుతో మున్సిపల్ ఎన్నికల్లోనూ బీజేపీ సత్తా చాటేలా నాయకులు వ్యూహ రచన చేస్తున్నారు.

### మున్సిపల్ పీఠం కైవసం చేసుకుంటాం..



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పరిగి మున్సిపల్ పై బీజేపీ జెండా ఎగుర వేస్తాం. 22 వార్డులలో బీజేపీ పోటీ చేస్తుంది. మెజార్టీ స్థానాలు కైవసం చేసుకొని తప్పకుండా చైర్మన్ పీఠం దక్కించుకుంటాం. మున్సిపల్ ఎన్నికˇల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చూపిస్తాం. మున్సిపాలిటీలో కేంద్ర ప్రభుత్వ నిధులతోనే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. బీజేపీతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం అవుతుంది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పరకాల మున్సిపల్ లో బీజేపీ జండా ఎగురవేస్తాం..

**బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్**

# మేడారం మహా జాతర ప్రారంభానికి మరో ఏడు రోజులు

మొదటిపేజీ తరువాయి

మరో వందేళ్ల వరకు నిలిచిపోయేలా సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణ అభివృద్ధికే రూ. 100 కోట్లను కేటాయించి రికార్డు సమయంలో పనులను పూర్తి చేశారు. ఈనెల 19 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం ఈ అభివృద్ధి పనులను జాతికి అంకితం చేశారు.

### జాతర నిర్వహణకు 50,000 మంది అధికారులు, సిబ్బంది ..

ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతరకు కోటిన్నరకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈజాతరకు వచ్చే భక్తులు మూడు దశలలో వస్తారు. జాతర ప్రారంభానికి ముందుగానే దాదాపు 30 నుండి 35 శాతం అమ్మవార్లను దర్శించుకుంటారు. జాతర సమయంలో 60 నుండి 65 శాతం, జాతర అనంతరం 3 .5 శాతం భక్తులు దర్శించుకుంటారు. ఇందుకుగాను, మేడారం జాతర ప్రదేశాన్ని మొత్తం 8 ప్రధాన పరిపాలనా జోన్ లుగా విభజించారు. ఈజోన్ ఒక్కొక్కటికి ఒక జిల్లా స్థాయి అధికారిని జోనల్ అధికారిగా, సీనియర్ అసిస్టెంట్ అధికారిని అసిస్టెంట్ జోనల్ అధికారిగా నియమించారు. 42 సెక్టార్లుగా ఏర్పాటుచేసి ఒక్కో సెక్టార్ కు మండల స్థాయి అధికారిని ఇంఛార్జిగా నియమించారు. వీటిలో ముఖ్యంగా, టెంపుల్ చిలకలగట్టు ప్రాంతాన్ని జోన్ 1 గా పెట్టి దీనిలో మాస్టర్ కంట్రోల్ రూమ్,మేడారం ప్రోటోకాల్ ఆఫీస్, టెంపుల్ ఎంట్రీ పాయింట్స్, టెంపుల్ ఎగ్జిట్ పాయింట్లు, గద్దెల వద్ద తప్పిపోయిన వారి క్యాంపు, మీడియా సెంటర్, ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం లను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్సు స్టాండ్ రెడ్డిగూడెం ను రెండవ జోన్ గా ఏర్పాటుచేసి బస్సుల అలైటింగ్ పాయింట్స్, మెస్, అధికారులు, ఉద్యోగుల బసను ఏర్పాటుచేశారు. స్తూపం, కోటూరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 3, 4 జోన్లలోనూ తప్పిపోయిన వారి కేంద్రాలు, ఓవర్ అల్ మానిటరింగ్ టీమ్స్, షటిల్ బస్సు సర్వీసులు ఏర్పాటు చేసారు. ఊరట్టం, శివరాం నగర్, పడిగాపూర్, నార్లాపూర్ లను మిగతా జోన్ లుగా విభజించి తగు ఏర్పాట్లు చేశారు.

### 21 శాఖలచే సివిల్, నాన్‌సివిల్ పనుల నిర్వహణ

ఈజాతరకు సంబంధించి సివిల్, నాన్ సివిల్ పనులను 21 ప్రభుత్వ శాఖలు చేపట్టాయి. ఎన్.ఎస్.ఎస్, ఆదివాసీ యూవకులు మొత్తం 2000 వేల మంది ప్రత్యక్షంగా ఈ జాతర నిర్వహణలో స్వచ్ఛందంగా భాగస్వామ్యమవుతున్నారు. అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన దాదాపు 50 వేల మంది అధికారులు, సిబ్బంది ఈ మేడారం జాతరను సక్రమంగా నిర్వహించడానికి నియమించారు. వీరిలో, ప్రధానంగా ఆరు వేలమందిని ప్రీజాతరకు ముందుగా, 32 వేల మందిని నాలుగు రోజుల పాటు జరిగే జాతర సందర్భంగా, ఆరువేలు పైగా సిబ్బందిని జాతర అనంతరం ఏడు రోజులపాటు పనులు నిర్వహించేందుకు కేటాయించారు. మెరుగైన నెట్వర్క్, కమ్యూనికేషన్ కు 27 శాశ్వత సెల్ టవర్స్, 33 వీల్ సెల్ టవర్స్ కోటిన్నర మందికి పైగా హాజరయ్యే ఈ జాతర సమయంలో మెరుగైన మొబైల్ సెల్ సేవలను అందించేందుకు బీ ఎస్ న్ ఎల్ , ఎయిర్ టెల్, జియో తదితర మొబైల్ ప్రొవైడర్లు విస్తృత ఏర్పాట్లు చేపట్టాయి. ఇప్పటికే, 27 మొబైల్ టవర్స్ ఏర్పాటు చేశాయి. మరో, 33 వీల్స్ టవర్లు, 450 వి హెచ్ ఫ్ సెట్స్ లను ఏర్పాటు చేశాయి.

# ఏనుమాముల మార్కెట్‌లో మిర్చి కి రికార్డు ధర

వరంగల్ సిటి జనవరి21 ప్రభాతవార్త

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో బుధవారం మిర్చి కి రికార్డు ధర పలికింది.గడిచిన నెల రోజులుగా రైతులు కొత్త మిర్చి తో పాటు పాత మిర్చిని తీసుకువచ్చి అమ్మకాలు చేస్తున్నారు.ప్రతి రోజు వంద నుంచి రెండు వందల క్వింటాళ్ల వరకు మిర్చి మార్కెట్ కు వస్తోంది.బుధవారం రోజున పత్తి,మిర్చి ధరలు ఇలా ఉన్నాయి.క్వింటా పత్తి రూ.7,700,తేజ మిర్చి రూ.19,500,341రకం మిర్చి రూ.25,000,వండర్ హాట్ (డబ్ల్యుహెచ్) రూ.30వేలు.పాత మిర్చి ధర ఇలా ఉంటే,కొత్త మిర్చి ధరలు తేజ రూ.20,200, 341రకం మిర్చి కి రూ.25,500 ధరలు పలికాయని అధికారులు తెలిపారు.



# ఆదాయానికి మించి ఆస్తులు: హన్మకొండ అదనపు కలెక్టర్ అరెస్టు

**ఏసీబీ ఆకస్మిక దాడులు 7.69 కోట్ల అక్రమ ఆస్తుల గుర్తింపు**
**పది చోట్ల సకాల సోదాలు: కలెక్టర్ వెంకట్ రెడ్డి కస్టడీలో**
**పదవిని అడ్డం పెట్టుకున్న దందా?: భారీ బంగారం-క్యాష్ స్వాధీనం**
**అవినీతి నిరోధక శాఖ రికార్డ్ సెర్చ్: 13(1), 13(2) కేసులతో నమోదు**

హన్మకొండ బ్యూరో - (ప్రభాతవార్త):

హన్మకొండ అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టినట్లు వచ్చిన తీవ్ర ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) బుధవారం ఉదయం భారీ సోదాలు జరిపి అరెస్టు చేసినట్లు అధికారికంగా వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి పది చోట్ల నిర్వహించిన ఈ సోదాల్లో కలెక్టర్‌కు చెందిన విలాసవంతమైన ఆస్తులు వెలుగులోకి వచ్చాయి. ఏసీబీ అధికారులు హైదరాబాదు, నల్గొండ, మిర్యాలగూడ, హన్మకొండలోని ఇళ్లతో పాటు సంబంధిత కార్యాలయాల్లోనూ దాడులు జరిపారు. ఈ సోదాల్లో మొత్తం ..7,69,38,000 విలువైన అక్రమ ఆస్తులు గుర్తించినట్లు తెలిపారు. ఇందులో భారీగా నగదు, బంగారం, ప్లాట్లు, వ్యవసాయ భూమి, వాహనాలు వంటి విలువైన ఆస్తులు ఉన్నాయి.

**స్వాధీనం చేసిన ఆస్తుల వివరాలు (ఏసీబీ ప్రకారం): సంఖ్య**

**ఆస్తి వివరాలు విలువ**

1. ఇండ్లలో గుర్తించిన ఆస్తులు ..4 కోట్లు 65 లక్షలు
2. కమర్షియల్ షాప్ ..60 లక్షలు
3. 8 ఓపెన్ ప్లాట్లు ..65 లక్షలు
4. వ్యవసాయ భూమి ..14.25 లక్షలు
5. స్వాధీనం చేసిన నగదు ..30 లక్షలు
6. బ్యాంక్ బాలెన్స్ ..44 లక్షలు
7. ఇంటి సామాను ..11 లక్షలు
8. వాహనాలు ..40 లక్షలు
9. బంగారం ..43.50 లక్షలు

మొత్తం విలువ: ..7.69 కోట్లు

**ఆరోపణల నేపథ్యం**

ప్రాథమికంగా వచ్చిన ఫిర్యాదుల మేరకు ఏసీబీ అధికారులు వెంకట్ రెడ్డి ఆస్తులపై గోప్యంగా దర్యాప్తు ప్రారంభించారు. పదవిని దుర్వినియోగం చేస్తూ వందల కోట్ల విలువైన ఆస్తులు కూడబెట్టి ఉండొచ్చనే అనుమానాల నేపథ్యంలో విచారణ మరింత వేగమందింది. సేకరించిన ఆధారాలపై 13(1), 13(2) అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి సోదాలు నిర్వహించారు. అదనపు కలెక్టర్ స్థాయి ఉన్నతాధికారి అరెస్టు కావడంతో జిల్లా అధికార వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. సీఎం, సీఎస్ కార్యాలయాలకూ నివేదికలు చేరినట్లు సమాచారం.

# వైభవంగా శ్రీ మార్కండేయస్వామి జయంతి ఉత్సవాలు

**బచ్చన్నపేట, జనవరి 21 ప్రభాతవార్త :**





బచ్చన్నపేట మండలకేంద్రంలోని శ్రీ శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో మార్కండేయ జయంతి ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. మాఘ మాస శుద్ధ తదియను పురస్కరించుకొని తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఈసందర్భంగా పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభం కాగా, అనంతరం శ్రీ మార్కండేయస్వామి వారికి, పంచముఖ ఆంజనేయ స్వామికి, నాగదేవతకు భక్తులు ప్రత్యేక భిషేకాలు నిర్వహించారు. గ్రామ పురోహితులు బ్రహ్మశ్రీ అర్వపల్లి శ్రీకృష్ణ శర్మ పర్యవేక్షణలో శ్రీ శివస్వామికి రుద్రాభిషేకం, లోక కళ్యాణార్థం మృత్యుంజయ హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ హోమంలో పెద్ద సంఖ్యలో భక్తులు దంపతుల సమేతంగా పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు భారీగా అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

**- కనువిందుగా వస్త్ర ఊరేగింపు...:**

సాయంత్రం స్వామివారికి మొగ్గముపై నేసిన ప్రత్యేక వస్త్రాన్ని తయారు చేస్తూ, మార్కండేయ స్వామి ఆలయం నుండి శివాలయం వరకు నిర్వహించిన ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మంగళ వాయిద్యాలు, భజనలతో బచ్చన్నపేట పురవీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీ గణపురం ఆనంద్ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

-

# వెల్దండ గ్రామానికి వైకుంఠ రథం అందచేత

## - దాత నర్ర శ్రీనివాస్‌రెడ్డి

**నర్మెట, జనవరి 21 ప్రభాతవార్త :**



నర్మెట మండలంలోని వెల్దండ గ్రామానికి వైకుంఠ రథాన్ని కీ.శే. మాజీ ఉప సర్పంచ్ నర్ర రాజిరెడ్డి జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు నర్ర రాధిక శ్రీనివాస్ రెడ్డి, సరోజినిదేవి, నర్ర తిరుమల్‌రెడ్డి, సద్గుణ్ రెడ్డి గ్రామ ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి వైకుంఠ రథాన్ని బుధవారం గ్రామస్తులకు అందచేశారు. అనంతరం కొమ్మూరి మాట్లాడుతూ గ్రామానికి సేవాకార్యక్రమాలు చేసే వ్యక్తులు ముందుకు రావాలని సూచించారు. వెల్దండ గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని అన్నారు. అనంతరం వైకుంఠ రథం దాత నర్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ఏలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికైనా తాను ముందు వరుసలో ఉంటానని పేర్కొన్నారు. గ్రామస్తులు, యువకుల కోరికమేరకు తన తండ్రి కి.శే నర్ర రాజిరెడ్డి జ్ఞాపకార్థం వైకుంఠరథంను అందిస్తున్నానని తెలియచేశారు. ఆదేవిధంగా వేణుగోపాలస్వామి దేవాలయంలోని గర్భగుడిలో స్వంత ఖర్చులతో టైల్స్ ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. సేవాభావం కలిగిన శ్రీనివాస్ రెడ్డిని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థాన చైర్మన్ గంగం నర్సింహ్మారెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్, వేణుగోపాలస్వామి దేవస్థాన చైర్మన్ వంగ భూపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు లక్ష్మీనారాయణ, గ్రామఅధ్యక్షుడు పెద్దమాతరి నర్సింహులు, నర్మెట, ఇసుకబావితండా సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్, బాలాజీ, నాయకులు ధరావత్ రాజు, కొన్నె ఆంజనేయులు, తిరుపతి, ఏలూరిమధు, బైరగోని మనోహార్, కల్వకుంట్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

**తరిగొప్పుల, జనవరి 21 ప్రభాతవార్త :**



తరిగొప్పుల మండలంలోని బొత్తల పర్రెలో గ్రామసర్పంచ్ భూక్య రవి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పిల్లలందరిని వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలకి పంపించాలని వివరించారు. పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పించి, పిల్లలు టీవీలు, మొబైల్ చూడకుండా చదువుపై శ్రద్ధ, దృష్టి సారించేలా చూడాలని వివరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి మాధవి, ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.




# వాహనం ఢీకొని గేదెలు మృతి

**ఖానాపురం, జనవరి 21,ప్రభాతవార్త**



గుర్తు తెలియని వాహనం ఢీకొని రెండు గేదెలు మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పరుచూరి నరేందర్‌కు చెందిన గేదెలు సాయంత్రం ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో టిప్పర్ వేగంగా వచ్చి ఢీకొనడంతో రెండు గేదెలు మృతిచెందినట్లు తెలిపారు. గేదెల విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని బాధితుడు తెలిపారు.జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. మృతిచెందిన గేదెలు రోడ్డుకు అడ్డంగా పడి ఉండటంతో వచ్చే వాహనాలకు ఎలాంటి ప్రమాదం జరుగకుండా ఉండటం కోసం హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ వీరస్వామి రమేష్‌లు, గేదెలను పక్కకు జరిపి రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది జరుగకుండా చేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌కేసులో 1.20లక్షల జరిమానా..

## - ఒకరికి రెండురోజులు జైలుశిక్ష

**జనగామ టౌన్, జనవరి 21 ప్రభాతవార్త :**

డ్రంక్ అండ్‌డ్రైవ్ కేసులో 1.20లక్షల జరిమానాతోపాటు ఒకరికి రెండురోజుల జైలు శిక్షను అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ సందీప విధించారు. బుధవారం జనగామ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... జనగామ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 13మందికి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.1.20లక్షలు జరిమానా విధించారని, లింగాలఘణపురం మండలం చీటూరుకు చెందిన బండారి ఆంజనేయులుకు రెండురోజులు జైలుశిక్ష విధించినట్లు తెలిపారు.

# శరవేగంగా మినీమేడారం పనులు



**చిల్పూర్, జనవరి 21 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి కొండాపూర్‌లో వెలిసినటువంటి మినీ మేడారం ఈనెల 27 నుండి 29వరకు జరుగుతున్నాటువంటి మినీమేడారం జాతరకు పనులను కమిటీ చైర్మన్ పింగిలి యోగానాధన్‌రెడ్డి బుధవారం పైప్ లైన్, రోడ్డు మరమ్మతులు, తాగునీటి వసతులు ప్రారంభించారు. అనంతరం జాతర చైర్మన్ మాట్లాడుతూ మినీ మేడారం జాతరను అంగరంగ వైభవంగా కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల సాకారంతో వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకూ అందరికి అందుబాటులో తాగునీరు, విద్యుత్ దీపాలతోపాటు తగిన వసతులు అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ పింగిలి యోగానాధన్ రెడ్డి, వైస్ చైర్మన్ రంగు రమేష్, శ్రీపతిపల్లి సర్పంచ్ నీల కర్ణాకర్, కోశాధికారి మాలోత్ రాజు, కేశిరెడ్డి కర్ణాకర్ రెడ్డి, బొల్లు వేంకటాద్రి, పల్లపు మహేష్, లోడం రవిందర్, సమ్మయ్య, బండి బాలరాజ్ తదితరులు భక్తులు పాల్గొన్నారు.




# కాళేశ్వరంలో రేపు వసంత పంచమి వేడుకలు

**శ్రీ మహా సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు**

**కాళేశ్వర క్షేత్రంలో అక్షరాభ్యాస మహోత్సవం**

**ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ అధికారులు**

**మహదేవపూర్, జనవరి 21, ప్రభాతవార్త**

శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ మహా సరస్వతి అమ్మవారి ఆలయంలో వసంత పంచమి పురస్కరించుకొని జనవరి 23, రేపు శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రత్యేక పూజలు, చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో ఎస్ మహేష్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమ వివరాలు... ఈ ఉత్సవం సందర్భంగా శ్రీ సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా ఆచరించి, చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. భక్తులు, గ్రామస్తులు, పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. సమస్త భక్తులు, గ్రామవాసులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని అమ్మవారి కృప పొందాలని కార్యనిర్వాహణాధికారి పిలుపునిచ్చారు. విద్యాదేవత అయిన సరస్వతి అమ్మవారి ఆశీస్సులతో చిన్నారుల భవిష్యత్తు రాణించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి**

**కాళేశ్వరం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉత్సాహంగా ప్రారంభమైన సీఎం కప్ పోటీలు**



**మహదేవపూర్, జనవరి 21, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండల పరిధిలోని కాళేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఖీసీఎం కప్ 2026ఖీ క్రీడా ఉత్సవాలు బుధవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ మోహన్ రెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకు ఈ ఖీసీఎం కప్ఖీ ఒక వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా, క్రమశిక్షణకు, మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం ఉప సర్పంచ్ చెమ్మల సుధీర్ కుమార్ మాట్లాడుతూ.. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు మండల, జిల్లా స్థాయిల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ, క్రీడాకారులందరికీ ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, వార్డు సభ్యులు రెవెల్లి రాకేష్, పానేం సంతోష్, నిట్టూరి మహేష్, బొల్లం రాజశేఖర్, రెవెల్లి మమత, స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు. మొదటి రోజు నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ ఇతర క్రీడా పోటీలు వీక్షకులను ఎంతగానో అలరించాయి.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 650 టీషర్ట్స్ వితరణ

**డీటీఎఫ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో పంపిణీ**

**విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**టీఎస్‌టీపీసీ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి**

**మహదేవపూర్, జనవరి 21, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం విద్యార్థులకు ఉచిత టీషర్ట్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) మండల శాఖ ఆధ్వర్యంలో, హైదరాబాద్‌కు చెందిన నోవెలిక్స్ ఫార్మాస్యూటికల్స్, ఎన్ఆర్ఐ యూఎస్ఏ టీమ్ ఆర్థిక సహాయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీటీఎఫ్ మండల అధ్యక్షులు మడక మధు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 650 మంది విద్యార్థులకు వివిధ రంగుల టీషర్టును పంపిణీ చేశారు.

**చదువే గొప్ప ఆయుధం...**




ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులను, సామాజిక బాధ్యతతో విద్యార్థులకు అండగా నిలుస్తున్న డీటీఎఫ్ సంఘాన్ని అభినందించారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ.. "చదువును మించిన ఆయుధం ప్రపంచంలో మరొకటి లేదని" డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

**దాతల ప్రోత్సాహం..**

దాత జయప్రకాష్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడానికి ఎందరో దాతలు సిద్ధంగా ఉన్నారని, విద్యార్థులు చదువుపైనే దృష్టి సారించాలని కోరారు. తహసీల్దార్ రామారావు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సంఘాలు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. మండల విద్యాధికారి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు, దాతల సహకారం ఉంటే ఉపాధ్యాయులు మరింత ఉత్సాహంతో మెరుగైన ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హసీనా బానో, ఉప సర్పంచ్ శ్రీజ, వార్డు సభ్యులు, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, జోనల్ బాధ్యులు తిరుపతి రెడ్డి, స్టేట్ కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వీరేశం పాల్గొన్నారు. అలాగే కాంప్లెక్స్ హెచ్ఎం రాజిరెడ్డి, గర్ల్స్ హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు కళ్యాణి, తిరుపతి రెడ్డి, డీటీఎఫ్ నాయకులు శ్రీకాంత్, రజిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతాపగిరిలో ఘనంగా ముగిసిన భూసేకరణ అవార్డు విచారణ

**-హాజరైన రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు**

**కాటారం, జనవరి 21, ప్రభాతవార్త**



చిన్నకాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మిస్తున్న కొత్త చెరువు భూసేకరణ ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా ప్రతాపగిరి గ్రామ పంచాయతీ పరిధిలోని ఏసీ 0900 భూములకు సంబంధించి బుధవారం అధికారికంగా ఖీఅవార్డు విచారణఖీ నిర్వహించారు. హాజరైన అధికారులు.. ఈ విచారణలో ఎస్.డి.సి, తహసీల్దార్ నాగరాజు, నాయబ్ తహసీల్దార్, వారి సిబ్బందితో పాటు, నీటిపారుదల శాఖ అధికారులు, గిర్దావర్, సర్వేయర్లు పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో భూమి కొలతలు, యాజమాన్య హక్కులు మరియు ఇతర సాంకేతిక అంశాలను అధికారులు పరిశీలించారు. ప్రజాప్రతినిధులు, రైతుల భాగస్వామ్యం.. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూర వెంకటేశ్వర రావు, ఇతర ప్రజాప్రతినిధులు, భూములు కోల్పోతున్న రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భూసేకరణకు సంబంధించి రైతులకు ఉన్న సందేహాలను అధికారులు నివృత్తి చేశారు. నష్టపరిహారం చెల్లింపు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తామని అధికారులు ఈ సందర్భంగా రైతులకు హామీ ఇచ్చారు. అవార్డు విచారణ ప్రక్రియ సజావుగా సాగిందని, నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు రెవెన్యూ యంత్రాంగం తెలిపింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే స్థానిక రైతులకు సాగునీటి కష్టాలు తీరుతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కనిపిస్తున్న టవర్లు..కానరాని సిగ్నళ్లు...!

**పలిమెల మండలంలో మొబైల్ సేవలు అస్తవ్యస్తం**

**పలిమెల, జనవరి 21, ప్రభాత వార్త**

దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ టెలికాం సంస్థగా పేరుగాంచిన భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) సేవలు పలిమెల మండలంలో పేరుకే పరిమితమయ్యాయి. మండలంలో ఉన్న బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ల నుంచి సరైన సిగ్నల్ అందక, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడు సేవలు అందుబాటులోకి వస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది.

**మొత్తం ఐదు టవర్లు.. పనిచేస్తోంది ఒక్కటే!**

పలిమెల మండలం వ్యాప్తంగా మొత్తం 5 బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్లు ఉండగా, వాటిలో 4 టవర్లు పూర్తిగా పనిచేయడం లేదు. ఒక టవర్ మాత్రమే అరకొరగా సేవలు అందిస్తుండటంతో, కాల్స్ డ్రాప్ అవడం, నెట్‌వర్క్ పూర్తిగా డౌన్ కావడం నిత్యకృత్యంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా బీఎస్ఎన్ఎల్‌పై ఆధారపడే ప్రభుత్వ కార్యాలయాలు, వృద్ధులు, రైతులు, విద్యార్థులు ఎక్కువగా ఉండటంతో సమస్య మరింత తీవ్రంగా మారింది.

**ప్రభుత్వ కార్యాలయాల పనులకు ఆటంకం..**

పలిమెల మండలంలోని గ్రామపంచాయతీలు, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటి అనేక ప్రభుత్వ విభాగాలు ఇప్పటికీ బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్, మొబైల్ సేవలపై ఆధారపడుతున్నాయి. నెట్‌వర్క్ అందకపోవడంతో అధికారుల మధ్య సమాచార మార్పిడికి ఆటంకం, ఆన్‌లైన్ సేవలు నిలిచిపోవడం, ప్రజల ఫిర్యాదులు సమయానికి నమోదు కాకపోవడం, అత్యవసర పరిస్థితుల్లో సంప్రదింపులు కుదరకపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి.

**విద్యార్థులు, రైతులకు తీవ్ర నష్టం..**

ఆన్‌లైన్ తరగతులు, డిజిటల్ సేవలు కీలకమైన ఈ రోజుల్లో సిగ్నల్ లేకపోవడం వల్ల విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు. రైతులు ఈ-క్రాప్ నమోదు, రైతు బంధు సమాచారం, వాతావరణ సమాచారం, వ్యవసాయ యాప్‌లు వంటి సేవలను



వినియోగించుకోలేక నష్టపోతున్నారు.

**సాంకేతిక సమస్యలే కారణం..**

బీఎస్ఎన్ఎల్ అధికారులు సంబంధిత బీఎస్ఎ న్ఎల్ అధికారులను వివరణ కోరగా జేటీఓ సురేష్ స్పందిస్తూ "సాంకేతిక సమస్యల కారణంగా ప్రస్తుతం సిగ్నల్ అందించలేకపోతున్నాం. ఈ సమస్య టి-ఫైబర్ వద్ద పెండింగ్‌లో ఉంది. ఎప్పుడు పరిష్కారం అవుతుందో మా చేతిలో లేదు" అని, స్పష్టమైన గడువు మాత్రం చెప్పలేకపోయారు.

**ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి..**

సంవత్సరాల తరబడి ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో మండల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రైవేట్ నెట్‌వర్క్‌లు అందుబాటులో లేని ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ ఒక్కటే ఆధారంగా ఉండగా, సేవలు నిలిచిపోవడం అన్యాయమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తాతల కాలం నుండి కాలినడకతో...!

**-ప్రతి జాతరకు కాలినడకతో ప్రయాణం**
**-మేడారం జాతరకు బయలుదేరిన ఖమ్మం జిల్లా వాసులు**

నల్లబెల్లి, జనవరి 21, ప్రభాతవార్త

తమ ఇంటి ఇలవేల్పుగా సమ్మక్క సారలమ్మను అనునిత్యం కొలుస్తూ నిజమైన వన దేవతలుగా కీర్తి గడించిన కోరుకున్న వారికి కొంగుబంగారంగా వెలసిన ఆ అమ్మవార్లను దర్శనం చేసుకునేందుకు ప్రతి మేడారం జాతరకు తమ తాతల కాలం నుండి పాదయాత్రతో ప్రయాణం చేస్తూ దర్శించుకుంటున్నామని పేర్కొంటూ ఖమ్మం జిల్లా వాసులు గట్టు కోయ తెగకు చెందిన భక్తులు పాదయాత్రలో భాగంగా నల్లబెల్లి మండలం జాతీయ రహదారి మీదుగా వెళ్తూ ఆ వనదేవతల జీవిత చరిత్రలను ప్రజలకు తెలియజేస్తున్నారు. గత ఐదు రోజుల క్రితం ఖమ్మం జిల్లా నుండి ప్రారంభమైన పాదయాత్ర ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకునేందుకు తమ పూర్వీకుల నుండి కాలినడక ద్వారా దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆ భక్తులు పేర్కొన్నారు. ఈ ఏడు జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు సైతం మొక్కులు చెల్లించేందుకు తమ ఇంటి ఇలవేల్పులను దర్శించుకునేందుకు పాదయాత్ర ద్వారా బయలుదేరామని గట్టు కోయ తెగకు



చెందిన భక్తులు పేర్కొన్నారు. ఈ పాదయాత్రతో సహదేవ తిరుపతిరావు శ్రీకాంత్ సూరయ్య పార్వతి లక్ష్మీ మంజునాథ్ మంజుల తో పాటు మరికొందరు బయలుదేరారు మరో రెండు మూడు రోజుల్లో మేడారం జాతర చేరుకొని జాతర ప్రారంభం నుండి సమ్మక్క సారలమ్మలు గద్దెలకు చేరుకొని తిరిగి ఆ వనదేవతలు వనప్రవేశం చేసిన అనంతరం తిరిగి తమ గ్రామాలకు చేరుకుంటామని ఖమ్మం జిల్లా సమ్మక్క సారక్కల భక్తులు పేర్కొన్నారు.

## ఉచిత విద్యుత్తు మంజూరి పత్రాల అందజేత



నల్లబెల్లి, జనవరి 21, ప్రభాతవార్త

మండలంలోని నారప్పపేట గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఉచిత విద్యుత్తు మంజూరి పత్రాలను అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ నల్లబెల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి తోడ్పాటును అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన గుర్తు చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము అర్హులైన లబ్ధిదారులకు ఉచిత విద్యుత్ మంజూరి పత్రాలను అందజేసినట్లు ఆయన తెలిపారు. ప్రజా పాలనకు నిలువెత్తు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అభివృద్ధి చెందిన మొదటి రాష్ట్రంగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతోపాటు వార్డు సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్‌కు ఘనసన్మానం



చెన్నారావుపేట,జనవరి 21, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ తోపాటు పలువురు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఇటీవల నిర్వహించిన స్థానిక ఎన్నికలలో సర్పంచ్ గా బుర్ర సుదర్శన్ గౌడ్ ఘనవిజయం సాధించారు. ఈ మేరకు గౌడ సంఘ ఆధ్వర్యంలో సర్పంచ్ తో పాటు వార్డ్ మెంబెర్స్ బండి చిన్ని,మేడి మాధవి లకు గౌడ సంఘం కుల పెద్ద మనిషి మేడి ప్రభాకర్,గౌడ సంఘం అధ్యక్షుడు కత్తి స్వామిగౌడ్ ఆధ్వర్యంలో కంఠ మహేశ్వర స్వామి ఆలయం వద్ద శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మాట్లాడుతూ గౌడ కులస్తులు ఎల్లప్పుడూ ఐక్యతను చాటుకోవాలన్నారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. తనకు అండగా నిలిచిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడి భిక్షపతి గౌడ్,బుడిగె నరేందర్ గౌడ్,బండి రమేష్ గౌడ్,మేడి రమేష్ గౌడ్, బుడిగే వెంకటేశ్వర్లు,మేడి సంతోష్ గౌడ్,గోపగాని వేణు గౌడ్ , కత్తి చంద్ర మోళి గౌడ్,పెరుమాండ్ల చక్రపాణి గౌడ్,పల్లె సతీష్ గౌడ్, బుడిగే సమ్మయ్య గౌడ్ ,పూజారి యాదగిరి గౌడ్,బత్తిని రాంబాబు గౌడ్, బుడిగే అశోక్ గౌడ్,పల్లె వెంకన్న గౌడ్, బుడిగే యుగంధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



చెన్నారావుపేట,జనవరి 21, ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో రజక వృత్తిదారుల సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ను బుధవారం ఆవిష్కరించారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇల్లందుల సాంబయ్య ఉపాధ్యక్షులు మామిడాల నరసయ్య లఆధ్వర్యంలో ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ రజక కులస్తులు ఎలాంటి విభేదాలు నా పక్కన పెట్టి సమస్యల సాధన కోసం ఏకం కావాలన్నారు ఇలానే రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షులు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి బర్ల యాకయ్య, మండల యూత్ అధ్యక్షులు కొత్తపెల్లి కరుణాకర్, యూత్ కార్యదర్శి ఉప్పుల వీరస్వామి, ఉపాధ్యక్షులు మర్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఉప్పరపల్లి విద్యార్థి

చెన్నారావుపేట, జనవరి 21, ప్రభాతవార్త



ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి సిద్దు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం విజయ తెలిపారు. ఇటీవల జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా సాఫ్ట్ బాల్ పోటీలలో విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. దీంతో రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం జరిగిందన్నారు. ఈ పోటీలు నిజామాబాద్ లో జనవరి 22 నుండి 24 వరకు జరుగుతాయి అన్నారు కాగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి నీతో పాటు అనునిత్యం ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తున్నవ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్నలను హెచ్ఎం జయ తో పాటు ఉపాధ్యాయులు సునీత, శశిధర్,పిన్నింటి బాలాజీ రావు, ఉదయ్ కుమార్, ఎల్ మొగిలి, కె.మాధవి, వర్దెల్లి సతీష్ కుమార్,హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహేద్, క్రాఫ్ట్ టీచర్, చింతకింది ఇందిర అభినందించారు.

## వ్యసనాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు



చెన్నారావుపేట, జనవరి 21, ప్రభాతవార్త

మత్తు వ్యసనాలకు అలవాటు పడి విద్యార్థులు ఎంతో విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఎంఈవో బైరి సరళ అన్నారు. స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాపయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపట్టిన కార్యక్రమానికి ఎంఈవో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మానసిక ఒత్తిడిని అదిగమించి చదువులపై ఏకాగ్రత పెంచాలన్నారు. మొబైల్ ఫోన్లు, చెడు వ్యసనాలు విద్యార్థులను ఎంతగానో ఆకర్షిస్తాయన్నారు. వాటిని దూరం చేస్తేనే విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. అలాగే పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున వారికి సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంలు ప్రభాకర్‌రావు, పత్తి నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, సిహెచ్ హరి, షాహిదా, మధుబాబు, హరి తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, జనవరి 21, ప్రభాతవార్త

విద్యార్థులు క్రమ శిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో బుదవారం వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్ఫూర్తి కార్యక్రమానికి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి ఇష్టంతో చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం కృషి చేయాలన్నారు. విద్యార్థి దశ నుండే ఒక గొప్ప లక్ష్యం ఎంచుకోవాలన్నారు. చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వసతి గృహంలో మౌళిక వసతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థలతో మధ్యాహ్న భోజనం చేశారు. కలెక్టర్ ఐదవ తరతగి విద్యార్థులకు ప్రత్యేకంగా టవల్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ చల్ల సతీష్, ఉపాధ్యాయులు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు జగన్మోహన్ సేవలు వెలకట్టలేనివి

చెన్నారావుపేట, జనవరి 21, ప్రభాతవార్త



కేవలం పాఠాలు బోధించడానికి పరిమితం కాకుండా ఆ ఉపాధ్యాయుడు చేసిన సామాజిక సేవలు వెలకట్టలేనివని పాఠశాల హెచ్ఎం ఎంఈఓ బైరి సరల అన్నారు. మండలంలోని జల్లి ప్రభుత్వ సెకండరీ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పుల్లూరి జగన్మోహన్ పదవీ విరమణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగన్మోహన్ దంపతులకు శాలువాలు కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ 2011నుండి ఇప్పటివరకు 14 సంవత్సరాలుగా మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ పేద విద్యార్థులకు అండగా నిలిచాడన్నారు. ఇలాంటి వ్యక్తి దూరం కావడం పాఠశాలకు ఎంతో లోటు అన్నారు ప్రతి ఉద్యోగికి బదిలీలు పదవి విరమణ తప్పదు అన్నారు. ఈ సమావేశంలో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, సరిత, అశోక్, శైలజ, బిక్షపతి, అనిత, పద్మావతి, రాములు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

చెన్నారావుపేట, జనవరి 21, ప్రభాతవార్త

పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో బుధవారం నెలకొంది. స్థానికులు పోలీసుల కథనం మేరకు విరాళాలు ఉన్నాయి. గ్రామానికి చెందిన కాసాని రాజు (32) శాయంపేటకు చెందిన నికితను ఎనిమిది సంవత్సరాల క్రితం పెళ్లి చేసుకున్నాడన్నారు. కుటుంబ కలహాలతో అతని భార్య రెండు సంవత్సరాల క్రితం పుట్టింటికి వెళ్ళింది అన్నారు. కాగా ఈనెల 16న భార్య వద్దకు వెళ్ళిన రాజు కాపురానికి వచ్చే విషయంలో వారితో గొడవ జరిగిందన్నారు భార్య కాపురానికి రాక సంవత్సరాలు గడుస్తుండగా క్షణికావేశానికి లోనైన రాజు ఈనెల 18న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం అన్నారు. నర్సంపేట లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందినప్పటికీ ఆరోగ్య విషమించి మృతి చెందాడన్నారు. మృతుడి తల్లి రాజకుమారమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని.**

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ను నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమెరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ కెమెరాలను వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రెయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, ములుగు కొత్త మున్సిపాల్టీ లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టి పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మునిసిపాలిటీ పరిధిలో అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులకు మునిసిపల్ ఎన్నికల సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

## వనమ్ మహిళా సహకార సంఘం సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న,జంగా. రాఘవరెడ్డి

**కాజిపేట్ జనవరి21(ప్రభాతవార్త)**

ఎఫ్ఎంఎం సాంఘీక సంస్థ ఆద్వర్యంలో వనమ్.రవి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని జంగా.రాఘవరెడ్డి మాట్లాడుతూ .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మహిళల అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోంది. మహిళలకు ఆర్థిక,సామాజిక భద్రత కల్పించడమే కాకుండా వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా కీలక నిర్ణయాలుతీసుకుంటోంది. మహిళల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రతిష్టాత్మక పథకాలలో ముఖ్యమైనది "ఇందిరమ్మ ఇళ్లు". దేశ తొలి మహిళా ప్రధాని, మహిళా శక్తికి ప్రతీక అయిన దివంగత ఇందిరా గాంధీ పేరుతో ఈ ఇళ్ల నిర్మాణం చేపట్టడం గర్వకారణం. స్వంత ఇల్లు లేని నిరుపేద మహిళలకు పక్కా ఇల్లు అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ఇందిరమ్మ ఇళ్ల ప్రధాన లక్ష్యం. మహిళలకు ఆర్థిక,సామాజిక భద్రత కల్పించడమే కాకుండా వారి ఆత్మగౌరవాన్ని పెంపొందించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. అదే విధంగా మహిళల రోజువారీ ఖర్చులను తగ్గించి వారి ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేసింది. దీని వల్ల ఉద్యోగాలు, విద్య, వైద్యం వంటి అవసరాల కోసం మహిళలు ఎలాంటి ఆర్థిక భారమూ లేకుండా స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశం లభిస్తోంది. ఇది మహిళల చలనం, స్వతంత్రతను మరింత పెంచుతోంది. ఇళ్లలో విద్యుత్ ఖర్చు భారాన్ని తగ్గించేందుకు గృహజ్యోతి పథకం ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తూ



మహిళలకు పెద్దరట కల్పించింది. విద్య, ఉపాధి, ఆరోగ్యం, నివాసం, రవాణా వంటి ప్రతి రంగంలో మహిళలకు మేలు చేసే విధంగా విధానాలు రూపొందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రానున్న రోజుల్లో మహిళల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవరెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘీక సంస్థ వనమ్ మహిళా సహకార సంఘం సీఈఓ, ఎస్ఆర్. నిర్మల మేనేజర్ అజయ్ కుమార్ అసిస్టెంట్ మేనేజర్ కుమ్మరి. రవికుమార్, అమర్, రాజేశ్వరి, లూర్దువే ఎరీ, జయ, అనిత, సుందరి. శ్రీకళ ఎఫ్ఎంఎ ౦, డైరెక్టర్, ఎస్ఆర్. సహాయ, శ్రీకాంత్ కరుణ, తదితరులు 600మంది మహిళలు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు.

---

## మేడారం వెళ్లే భక్తుల సౌకర్యార్థం మెడికల్ క్యాంపులు ఏర్పాటు

**కాజిపేట్ జనవరి21(ప్రభాతవార్త)**

కాజీపేట పరిసర ప్రాంతాలు ఇతర రాష్ట్రాల, ప్రాంతాల నుండి రైళ్లలో మేడారం వచ్చే భక్తుల సౌకర్యార్థం టి.జి.ఎస్.ఆర్.టి.సి కాజీపేట పోలీస్ స్టేషన్ ఎదురుగా గ రైల్వే స్టేడియంలో ప్రత్యేక బస్టాండ్ క్యాంపును ఏర్పాటు కోసంసంబందించి బుధవారం రోజు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థము టికెట్ తీసుకునేందుకు క్యూ లైన్లు, మంచినీరు, టాయిలెట్స్, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ యొక్క క్యాంపు నుండి సుమారు 200 బస్సులు భక్తుల సౌకర్యార్థము టీజీఎస్ఆర్టిసి నడుపుతుంది. కావున వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులు ఈ యొక్క సౌకర్యాన్ని వినియోగించుకోవాలని టీజీఎస్ఆర్టీసీ, వరంగల్ 2



డిపో మేనేజర్, మాటూరి. రవిచందర్ కోరారు. ఈ యొక్క భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వరంగల్ రీజియన్ రీజినల్ మేనేజర్, డి. విజయ భాను, డిప్యూటీ రీజినల్ మేనేజర్లు, భాను కిరణ్, ఎం. మహేష్ వరంగల్2, డిపో మేనేజర్ రవి చందర్, భవాని, బైరి. రవీందర్ పాసెంజర్ గైడ్ ఇతర ఆర్టీసీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

## తాత్కాలిక డివైడర్లను ఏర్పాటు చేసి సహకరించండి

**హసన్ పర్తి, జనవరి 21, ప్రభాతవార్త.** గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి ప్రధాన రోహదారిపై తాత్కాలిక డివైడర్లను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరుతూ బుధవారం స్థానిక ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజుకు 62 డివిజన్ కార్పొరేటర్ శివకుమార్ వినతి పత్రం అందజేశాడు. వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన నిమిత్తం హసన్ పర్తి కి వచ్చిన ఎమ్మెల్యేకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చాడు. జాతీయ రహదారునికి ఇరువైపులా మరో రెండు మీటర్ల రోడ్డును విస్తరించి తాత్కాలిక డివైడర్లను పూర్తిగా మార్చాలని, అదేవిధంగా మరో మరో కోటి రూపాయలను డివిజన్ కు కేటాయించి మిగిలిన సిసి రోడ్లను, డ్రైనేజీ నిర్మాణాలను పూర్తిచేయాలని కోరాడు. వినతి పత్రం ఇచ్చిన వారిలో వేల్పుల తిరుపతి, చకిలం రాజేశ్వరరావు, మేకల హరిశంకర్, సుమన్, డి రాజు, కుంభాకర్ సాయి తదితరులు ఉన్నారు.



---

# ములుగు వార్త



## రాజకీయ వేధింపులే కాంగ్రెస్ పార్టీ ఏకైక అజెండా

**భూక్య జంపన్న, బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు.**




**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** హరీష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు పంపడంపై బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పస లేదని, అది కేవలం రాజకీయ కక్ష సాధింపు అని సాక్షాత్తూ సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా చెప్పడమే కాకుండా కేసును కూడా కొట్టేసిందన్నారు. అత్యున్నత న్యాయస్థానం తీర్పుతోనే ఈ డ్రామా ముగిసిపోయినా, మళ్లీ హరీష్ రావుకి నోటీసులు ఇవ్వడం చూస్తుంటే రేవంత్ రెడ్డి సర్కార్ ఎంత దిగజారిందో అర్థమవుతోందన్నారు. సీఎం బావమరిది కి బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే, దాని నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ఖిడైవర్షన్ పాలిటిక్స్ఖి తప్ప మరొకటి కాదు కానీ విచారణల పేరుతో, నోటీసులతో ప్రతిపక్ష గొంతు నొక్కాలని చూస్తే అది మీ భ్రమ మాత్రమే అన్నారు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా.. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటా మన్నారు . అడుగడుగునా ప్రశ్నిస్తూనే ఉంటామని , చౌకబారు బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య జంపన్న పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## ధర్మసాగర్‌లో సీఎం కప్ గ్రామస్థాయి క్రీడలు ప్రారంభం

**ధర్మసాగర్ జనవరి 21 (ప్రభాతవార్త )**



:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో సీఎం కప్ రెండవ ఎడిషన్ గ్రామస్థాయి క్రీడలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ క్రీడా కార్యక్రమానికి ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాచర్ల జ్యోతి మాట్లాడుతూ గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడమే సీఎం కప్ లక్ష్యమని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అఫ్జల్, ధర్మసాగర్ పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆసనాల శ్రీనివాస్, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంగళమురళి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్, ఒకటవ వార్డు సభ్యుడు సాంబరాజు పాల్గొన్నారు. అలాగే విద్యార్థిని, విద్యార్థులు, క్రీడాకారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేడు సీఎం కప్ 2025 క్రీడలు ప్రారంభం

**భీమదేవరపల్లి: జనవరి 21 (ప్రభాత వార్త)** మండలంలో ఈనెల 22న గ్రామపంచాయతీ స్థాయిలో సీఎం కప్పు 2025 క్రీడలు జరుగ ుతాయని బుధవారం భీమ దేవరపల్లి ఎంపీడీవో వీరేశం తెలిపారు. ఈనెల 28 నుండి 31 వరకు మండల స్థాయి క్రీడలు జరగనున్నాయి. 28న వాలీబాల్ అథ్లెటిక్స్, 29న కబడ్డీ, 30వ తేదీన కోకో క్రీడలు నిర్వహించి నట్లు తెలిపారు. ఆసక్తి కల యువతి యువకులు క్రీడలలో పాల్గొనుటకు సంబంధిత పి ఈ టి ల దగ్గర ఆన్లైన్లో పేర్లు నమోదు చేసుకొని క్రీడలో పాల్గొనాలని సూచించారు. క్రీడల నిర్వహణకు భీమదేవరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల నందు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

# మహిళలు హక్కుల కోసం ఉద్యమించాలి

**మహాసభల జయప్రదం కోరుతూ ఐద్వా జెండా ఆవిష్కరణ..**

**జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్సం నాగమణి, గొంది దేవేంద్ర**

**గోవిందరావుపేట ప్రభాతవార్త,** మహిళలు హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొంది దేవేంద్ర కురుసం నాగమణి అన్నారు. బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) గోవిందరావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పసర గ్రామంలో శ్రీరామోజు సువర్ణ అధ్యక్షతన మహిళా సంఘం జెండాను జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుర్సం నాగమణి, గొంది దేవేంద్ర ఆవిష్కరించారు. అనంతరం మహాసభల జయప్రదం కోరుతూ పోస్టర్ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈనెల 25 నుండి 28 వరకు అఖిలభారత 14వ మహాసభలు హైదరాబాద్ కేంద్రంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సభకు దేశం నలుమూలల నుండి మహిళ ప్రతినిధులు హాజరై మహిళా సమస్యలపై చర్చించడం జరుగుతుందని వారు తెలిపారు. మహిళల హక్కులే మానవ హక్కులని మహిళలపై పెరుగుతున్న హింసను ప్రతిఘటించడం కోసం మహిళలు సన్నద్ధం కావాలని అందుకోసం సంఘటిత పోరాటాలే శరణ్యమని వారు అన్నారు. ప్రజాస్వామ్యం సమానత్వం స్త్రీ విముక్తి అనే నినాదంతో మహిళా సమస్యలపై తమ సంఘం పోరాడుతుందని వారు తెలిపారు. మహిళలకు సమాన హక్కులు, విద్య, బాల్యవివాహాల నిషేధం, ఆస్తి హక్కు చట్టం, ఈ వరకట్న వేధింపుల నిరోధక చట్టం, స్థానిక సంస్థలలో 50 శాతం రిజర్వేషన్లు తదితర సమస్యలపై తమ సంఘం పోరాటం చేసిందని సాధించుకున్నదని అన్నారు. పని హక్కు, ఆహార భద్రత, ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టం తదితర అంశాలపై వేలాది మంది మహిళలను కూడగట్టి హక్కులు సాధించుకోవడంలో అగ్రభాగాన పోరాడిందని తెలిపారు. నేడు అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభ పాటవాలు చాటుతూ కాదేది మాకనర్హం అంటూ



కదం తొక్కుతున్నారని అన్నారు. సమాజం ముందుకు పోతుంటే మరోవైపు మహిళలపై పెరుగుతున్న హింస, అభద్రత, నిరుద్యోగం, తగ్గుతున్న స్త్రీ పురుష నిష్పత్తి, విద్య, వైద్యం ప్రజలందరికీ అందుబాటులో లేకపోవడం, ఆందోళన కలిగిస్తుందని వారు తెలిపారు. మహిళలని మళ్ళీ నాలుగు గోడలకు పరిమితం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తిరోగమన విధానాలు ముందుకు తీసుకువస్తుందని అన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పదేళ్ల కాలంలో మహిళలు, మైనారిటీలు, దళిత వర్గాల కు భద్రత కరువైందని మేధోవికాసాన్ని ప్రజాస్వామ్యాన్ని మనువాదం సహించలేక పోతుందని అన్నారు. కుటుంబాలకు రక్షించుకోవడం కోసం తల్లులు వీధుల్లోకి వస్తున్నారని ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తున్నారని తెలిపారు. ఢిల్లీలో నిర్భయ మణిపూర్ లో రావణకాష్టం జరుగుతున్న మహిళలపై దాడులు దురాగతాలు రోజుకు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత మహిళా నాయకురాళ్ళు బృందాకరత్, శ్రీమతి టీచర్, ఎస్ పుణ్యవతి, సుధా సుందర రామన్, దావలె తదితరులు హాజరై రానున్న పోరాటాలకు దిశా నిర్దేశం చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కవిత ,వరలక్ష్మి, సరళ ,వెంకటరమణ, కళమ్మ, కౌసల్య, స్వరూప, సులోచన, రజిత, లక్ష్మీ అచ్చమ్మ, దితరులు పాల్గొన్నారు.

# ఏటూర్‌నాగారం వార్త

## విద్యార్థులకు ఐడి కార్డుల పంపిణీ

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 6వ తరగతి విద్యార్థులకు కొంపెల్లి రమణారెడ్డి హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ ఫౌండర్ కొంపెల్లి ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఐడి కార్డులను కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈవో ప్రభాకర్ చేతుల మీదుగా విద్యార్థులకు ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. విద్యార్థులకు ఐడి కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందించడంతో పాటు వారి భద్రతకు కూడా ఎంతో దోహదపడతాయని, పాఠశాల పరిధిలోనే కాకుండా బయటనూ విద్యార్థుల గుర్తింపుకు ఐడి కార్డులు ఉపయోగపడతాయని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు అందించడం అభినందనీయమని, ఈ ట్రస్ట్ సమాజహిత కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుండటం సంతోషకరమన్నారు. ట్రస్ట్ ఫౌండర్ ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో ఈ ఐడి కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో ముందుకెళ్లి తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ విద్యార్థుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాధిక, ట్రస్ట్ సభ్యులు సాయితేజ రెడ్డి, ఏఏపి చైర్మన్ ఫరీన్ బేగం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిఖిల్ కుమార్‌కు ఆత్మీయ సన్మానం

**(రాయినిగూడెం) ములుగు బ్యూరో ప్రభాతవార్త :**



మండలంలోని రాయిని గూడెం గ్రామానికి చెందిన వజ్జ నిఖిల్ కుమార్ ఈనెల 18న ముంబాయి లో జరిగిన జాతీయస్థాయి మ్యారాథన్ పోటీల్లో ములుగు జిల్లా నుండి పాల్గొని 42 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిఖిల్ కుమార్ ను రాయిని గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సిపిఎం పార్టీ ఏజెన్సీ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా గుండెబోయిన రవి గౌడ్ మాట్లాడుతూ మారుమూల గ్రామం రాయిని గూడెం ఏజెన్సీ నుండి జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయమని, జనవరి 4న చెన్నైలో 32 కిలోమీటర్లు పూర్తి చేయడం, అలాగే జనవరి 11నచైన్నై లో జరిగిన 5150 ఐరన్మన్ ట్రయతలోన్ కూడా పూర్తి చేయడం జరిగిందని, జనవరి 18 న ముంబాయి లో 42 కిలోమీటర్లు కూడ పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. వజ్జ నిఖిల్ కుమార్ ఇంత స్థాయికి రావడం ములుగు జిల్లాకే గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ పట్టుదల ఉంటే కానిది లేదని మన లక్ష్యం కోసం ప్రణాళికబద్ధంగా పనిచేస్తే విజయం అసాధ్యం కాదని అన్నారు. యువత చెడుదారులు పట్టకుండా చదువుమీద మరియు వారికి ఇష్టమైన క్రీడల మీద దృష్టి పెట్టి ప్రయత్నం చేస్తే భవిష్యత్తు ఎదుగుదలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈసం సునీత, ఉపసర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్ రావు, గుట్టమీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండె మీది వెంకటేశ్వర్లు, లింగంపల్లి సంపత్ రావు, గడ్డం రాజేశ్వర్, దొమ్మటి రాజేందర్, మంకిడి సమ్మయ్య, గంటా మోరి, సాంబయ్య, వజ్జ నారాయణ, వజ్జ గణేష్, చెరుకుల రాజు, చెరుకుల సమ్మయ్య, గుడెల్లి సంపత్, పాయం నరేష్, నాలి సాంబయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయంను దర్శించుకున్న కేంద్ర ప్రభుత్వ శిక్షణ అధికారులు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**

మండలం లోని పాలంపేట గ్రామం లో గల ప్రపంచ ప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయంను మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి శాఖ హైదరాబాద్ సంస్థ లో శిక్షణ పొందుతున్న 70 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ భారత్ దర్శన్ స్టడీ టూర్ లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్లు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే విదేశీయులు క్యూబా దేశానికి చెందిన హెక్టర్, పేలాసియస్, లు కూడా రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్నారు. టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ ఆలయ చరిత్ర శిల్పకళా ప్రాముఖ్యత గురించి వారికి వివరించారు. వారి వెంట ఎంసిహెచ్ఆర్డి అధికారులు శ్రీకాంత్, రవి, ఆర్ ఐ రమేష్ టూరిస్ట్ పోలీస్ లు ఉన్నారు.





## ఇంకుడు గుంతల పనులు ప్రారంభం

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి దిశగా చేపట్టిన ఇంకుడు గుంతల పనులను బుధవారం గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి మళ్లించడం ద్వారా నీటి నిల్వలు పెరుగుతాయని, భవిష్యత్‌లో తాగునీటి సమస్యలు తగ్గుతాయని తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగు పరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు నల్ల కోటి, బానోత్ సునీల్, అన్నబోయిన శ్రావణ్, కనుకుంట్ల బిక్షపతి, సీనియర్ నాయకులు పిట్ట విజయబాబు, జాకీర్, చేరాలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిళ్ళ ఢీ.

## ఒకరు మృతి.





**మంగపేట జనవరి21, ప్రభాతవార్త.** మంగపేట మండలంలోని చుంచుపల్లి లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. పినపాక మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీ. కొత్తగూడెం గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ పానేం ప్రకాష్, మృతి చెందారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇద్దరు పిల్లలు ఒక పాప, ఒక బాబు ఉన్నారు. సంక్రాంతి పండుగ కి పుట్టింటికి వెళ్ళిన తన భార్యని తీసుకురావడం కోసం ములుగు జిల్లా వాజేడు మండలం జగన్నాథపురం గ్రామానికి వెళ్తున్న క్రమంలో మండలం చుంచుపల్లి గ్రామంలో అతనికి ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం వేగంగా ఢీ కొట్టడంతో అతనికి బలమైన గాయాలు కావడంతో పానెం ప్రకాష్ (30), అక్కడికక్కడే మృతి చెందాడు. తలకు హెల్మెట్ లేకపోవడంతో బలమైన గాయాలు తగిలి వెంటనే ప్రాణాలు కోల్పోయాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏటూరు నాగారం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## కాజీపేట ఆర్ఓబి పనుల పరిశీలించిన ఎమ్మెల్యే,నాయిని

**కాజిపేట్ జనవరి 21(ప్రభాతవార్త)**

కాజీపేట ఫాతిమా నగర్ నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) పనులను బుధవారం రోజున సంబంధిత రోడ్లు భవనాల (ఆర్ !! బి) శాఖ అధికారులతో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు,నాయిని.రాజేందర్ రెడ్డి పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణంలో జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, పనులను వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరను దృష్టిలో పెట్టుకొని ప్రజా రవాణాకు ఈ ఆర్ఓబిను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో నిధులను సత్వరమే మంజూరు.చేసి పనులు ప్రారంభించామని,తెలిపారు.అయితే అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల పనుల్లో కొంత జాప్యం చోటు చేసుకున్నట్లు చెప్పారు.ప్రధానంగా ఈ బ్రిడ్జి రైల్వే శాఖ పరిధిలో ఉండటం,నిర్మాణానికి అవసరమైన భారీ పరికరాలు ఇతర రాష్ట్రాల నుంచి తీసుకురావాల్సి రావడం వల్ల ఆలస్యం జరిగిందని వివరించారు. అయినప్పటికీ రైల్వే అధికారులతో నిరంతరం సంప్రదింపులు,కొనసాగిస్తూ,సమస్యలను పరిష్కరిస్తూ పనులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.రానున్న అతి కొద్ది కాలంలోనే కాజీపేట ఆర్ఓబి నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి



తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మేడారం జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు వివిధ జిల్లాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో, వారికి ఎలాంటి ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.నగర నలువైపులా ఉన్న బ్రిడ్జిల పనులను వేగంగా పూర్తి చేయడానికి ఎమ్మెల్యేలందరం సమిష్టిగా కృషి చేస్తున్నామని, ప్రజల సౌకర్యమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ట్రాఫిక్ సమస్యలు లేకుండాసమర్థవంతమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.ఇప్పటికే రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి ఎన్.ఐ.టి నుంచి హంటర్ రోడ్డు వరకు రోడ్డు వెడల్పు ప్రక్రియనుప్రారంభించామని, ఈ పనులు పూర్తైతే నగరంలో రాకపోకలు మరింత సులభతరం అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఊనికిచర్ల వద్ద పూర్తి సౌకర్యాలతో యూని సిటీ మాడెల్ లేఔట్ అబివృద్ది

**కాజిపేట్ జనవరి21(ప్రభాతవార్త)**

హనమకొండ జిల్లా పరిధిలో వివిధ మండలాల నుండి భూయజమానులు 130 ఎకరాలలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థచే లాండ్ పూలింగ్ ద్వారా అభివృద్ధి పరుచుటకు గాను ముందుకు వచ్చారు. అందులో ఆత్మకూరుకు సంబందించిన భూ యజమానులు తమ స్వంత భూములను 21 !! ఎకరాలు అభివృద్ధి కొరకు ఇచ్చి కుడా వారితో డెవలప్మెంట్ అగ్రిమెంట్ రిజిస్ట్రేషన్ చేశారు.ఇట్టి సందర్భముగా కుడా ఛైర్మన్,ఇనుగాల.వెంకట్రామ్ రెడ్డి, వైస్ ఛైర్మన్,చాహత్ బాజపాయి అట్టి భూ యాజమానులను అభినందించి త్వరలోనే వారి,భాగస్వామ్యంతో డెవలప్మెంట్ పనులు పూర్తి చేయగలమని తెలిపినారు.రియల్ ఎస్టేట్ మార్కెట్ పరిస్తితుల దృష్ట్యా,



కూడా వారిని ఆసక్తిగల భూ యజమానులు సంప్రదించినచో వరంగల్ హనమకొండ జిల్లాలో ప్రణాళికా బద్ధమైన లేఔట్ భూముల అబివృద్ధిజరుగుతుందని అందులో అన్నీ సౌకర్యములతో మాడెల్ లేఔట్ జరపబడుతుందని తెలిపినారు. అదే విదంగా,వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ సమీపంలో ఊనికిచర్ల వద్ద పూర్తి సౌకర్యాలతో రోడ్డు లు వేసి 145 ఏకరములలో కుడా వారిచే లావుని పట్టాదారుల భాగస్వామ్యంతో యూని సిటీ మాడెల్ లేఔట్ ని అబివృద్ధి పరుస్తున్నాము.అన్నారు

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**హసన్ పర్తి, జనవరి 21, ప్రభాతవార్త.**

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 వ డివిజన్ హసన్ పర్తి లో కోటి 30 లక్షల రూపాయలతో పలు కాలనీలో సిసి రోడ్ల నిర్మాణపు పనులను బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేశాడు. గాంధీనగర్ మార్కండేయ గుడి నుంచి బట్టల బజార్ గుండ నాగ మల్ల సురేష్ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణము, రాంనగర్ నుంచి గాంధీ విగ్రహం వరకు సిసి రోడ్డు నిర్మాణం అదే విధంగా సెయింట్ మేరీస్ హై స్కూల్ బద్ద సీసీ రోడ్డు నిర్మాణం, విజయ గార్డెన్ నుంచి సెయింట్ మేరీస్ హై స్కూల్ వరకు పైపులైను నిర్మాణము చేపట్టనున్నట్లు చేయనున్నట్లు కార్పొరేషన్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని గుర్తు చేశాడు. స్థానిక నాయకత్వం ప్రభుత్వ పథకాలను వారి వారి ప్రాంతాలలో ఉపయోగించుకొనుటకు అవగాహన పెంచుకొని అభివృద్ధి చేసుకోవాలని సూచించాడు. గాంధీనగర్, రాంనగర్ ప్రజలు రోడ్డు వెడల్పుకు అధికారులకు సహకరించాలని తద్వారా మీ కాలనీలే విశాలంగా, అందంగా కనిపిస్తాయని తెలిపాడు. ఏవైనా చిన్నచిన్న తొలగింపులు ఉన్నట్లయితే కాలనీవాసులు పెద్ద మనసుతో అర్థం చేసుకొని సహకరించాలని వారికి సూచించాడు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, కాంగ్రెస్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు కనుపర్తి కిరణ్, ఎర్రగట్టు దేవస్థాన చైర్మన్ వెంకటస్వామి, మాజీ జడ్పిటిసి వింజమూరి వెంకటేశ్వర్లు ,మాజీ సర్పంచ్ పుల్లా రవీందర్, జన్ను రవీందర్, వేల్పుల సంపత్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్, పిట్టల కుమారస్వామి, వేల్పుల తిరుపతి, మేకల హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ ఏర్పాటుకు భూమి పూజ చేసిన ఎంపీ

హసన్ పర్తి, జనవరి 21, ప్రభాతవార్త.నగరంలోని 66వ డివిజన్ హసన్ పర్తి పెద్ద చెరువు కట్టపై ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయుటకు వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య బుధవారం స్థానిక ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు తో కలిసి భూమి పూజ చేశారు. ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే కె. ఆర్ నాగరాజు ఇచ్చిన హామీ ప్రకారం జిమ్మును ఏర్పాటు చేయుటకు తలచినట్లు ఎంపీ కడియం కావ్య తెలిపారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం డివిజన్లోని ప్రజలు ముఖ్యంగా యువకులు తమ ఆరోగ్య, బలాన్ని పెంచుకొనుటకు జిమ్ములను విరివిగా ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్ద చెరువు కట్టపై వాకర్స్ కోరిక మేరకు తాను ఎన్నికల సమయంలో జమ్ము ఏర్పాటుకు హామీ ఇవ్వడం జరిగిందని దానిని నేడు నెరవేర్చుతున్నందుకు సంతోషంగా ఉందని తెలిపాడు. పెద్ద చెరువు వాకర్స్ జమ్మ వస్తువులను జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత వారిపై ఉంటుందని సూచించాడు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కనపర్తి కిరణ్, ఆరెల్లి వెంకటస్వామి, వింజమూరు వెంకటేశ్వర్లు, వేల్పుల సంపత్, పరుష సతీష్, జన్న రవీందర్, వీసం సురేందర్ రెడ్డి, గరిగే రాజు, బిగుళ్ల సురేష్, పెద్దమ్మ నరసింహ రాములు, పుల్లా రవీందర్, బల్సు కురి శ్రీనివాస్, గొర్రె కిరణ్ ,మేకల మధు, వాకర్స్ బరుపటి సంపత్, ఆకుతోట రమేష్ ,రేబెల్లి ప్రకాష్, పాపిశెట్టి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.






## క్రీడలకు సీఎం కప్పుతో కొత్త ఊపిరి.

**.నడికుడ,జనవరి 21(ప్రభత వార్త):**

క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశంతో తలపెట్టిన సీఎం కప్పు 2026 క్రీడ పోటీలు నడికూడ మండలం కంటాత్మకూర్ గ్రామంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంటాత్మకూర్ పి.ఈ.టి ప్రేమేందర్ ఆధ్వర్యంలో సీఎం కప్ గ్రామ స్థాయి క్రీడల పోటీలకు గ్రామ ఉపసర్పంచ్ కంటాత్మకూర్ కుమార స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని పచ్చ జెండా ఊపి క్రీడలను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్బంగా ఉపసర్పంచ్ కంటాత్మకూర్ కుమారస్వామి మాట్లాడుతూ..యువకులు, మహిళలు, చిన్నారులకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి క్రీడా అవకాశాలను కల్పించడం ఈ క్రీడల ప్రధాన ఉద్దేశ్యమని అన్నారు. చదువుతో పాటు క్రీడలు ఉంటే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు నాయకత్వ లక్షణాలు, టీమ్ వర్క్ గురించి నేర్చుకుంటారని క్రీడాకారులకు సూచించారు.ఈ క్రీడలతో యువత,చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు, క్రీడలతో పల్లెల మధ్య పోటీలు నిర్వహిస్తున్నామని ఉపసర్పంచ్ తెలిపారు. గ్రామస్థాయిలో జట్లు తయారు చేసి మండల స్థాయికి, ఆ తరువాత జిల్లా స్థాయికి, అ తరువాత రాష్ట్ర స్థాయి ఎంపిక చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు.క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పాల్గొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఉపసర్పంచ్ ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ భార్గవి, ప్రజా ప్రతినిధులు, జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఉపాధ్యాయుల బృందం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ యువత, క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

**ధర్మసాగర్ జనవరి 21 (ప్రభాతవార్త )**

:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. శ్రీధర్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ధర్మసాగర్ ఎస్సై దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, హెల్మెట్ వినియోగం, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై ఎస్సై వివరించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చిట్టిబాబు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనాథ్, హమీద్ హుస్సేన్, పోలీస్ కానిస్టేబుల్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎంజిఎన్ఆర్ఈజిఏ పునరుద్ధరణకు డిమాండ్

**నడికుడ,జనవరి 21(ప్రభత వార్త):**

పని చేసే రాజ్యాంగ హక్కుకు మద్దతు ప్రకటిస్తూ నర్సక్కపల్లి గ్రామ సభ తీర్మానం చేసింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్ఆర్ఈజిఏ)ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పని కోరిన వెంటనే పని కల్పించే చట్టబద్ధమైన హామీని అమలు చేయాలని, సంవత్సరంలో ఏ సమయంలోనైనా పని కోరే హక్కు గ్రామీణ ప్రజలకు ఉండాలని ఆయన అన్నారు.అలాగే ఎంజిఎన్ఆర్ఈజిఏ దేశవ్యాప్త స్వభావాన్ని కొనసాగిస్తూ, పనుల ఎంపిక, ప్రణాళిక బాధ్యతలను గ్రామ పంచాయతీలకే అప్పగించాలని డిమాండ్ చేశారు. అయితే బీజేపీ ప్రభుత్వం ప్రజలకు నేరుగా ఉపాధి కల్పించకుండా కాంట్రాక్టర్ పద్ధతిని అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు. దీనిని మూకుమ్మడిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమారస్వామి, వార్డు సభ్యులు నాగుల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, బుర్ర సురేందర్ గౌడ్, ముంజ రమా, సదయ్య, రఘు, శ్రీనివాస్, భద్ర, మల్లమ్మ, ప్రత్యూషతో పాటు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు

**ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ లక్ష్యం**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

గీసుగొండ జనవరి 21 ప్రభాతవార్త




పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేసారు. బుధవారం గీసుగొండ మండలం కొనాయమాకుల రైతు వేదికలో ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి !! షాది ముబారక్ , సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 46 మంది లబ్ధిదారులకు 46 లక్షల 5వేల 336 విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను, 35 మందికి 16 లక్షల 20 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశామని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణి లక్ష్మి పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ చీరల పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, శ్రీనిధి రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, తదితర సంక్షేమ పథకాలను అమలు చేసి మహిళా సాధికారితకు ప్రజా ప్రభుత్వం సహాయ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోట లోని నల్లరాతి కట్టడాలు అద్భుతం

**స్టడీ టూర్‌లో కోటను సందర్శించిన వివిధ రాష్ట్రాల వారు**

వరంగల్ సిటి జనవరి21 ప్రభాతవార్త



ఒరుగల్లు లో ప్రసిద్ధిగాంచిన ఖిలా కోటను మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హైదరాబాద్ చంద్రజ్యోతి నేతృత్వం లో న్యూ ఢిల్లీ కి చెందిన వివిధ రాష్ట్రాల వారు సందర్శించారు. బుదవారం రోజున భారత్ దర్శన్ స్టడీ టూర్ లో భాగంగా అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ లు డెబ్బై మంది వరకు ఖిలా వరంగల్ కోట లో సందడి చేశారు.కోట లోని కాకతీయులు నిర్మించిన కళాఖండాలు అద్బుతం గా ఉన్నాయని తెలిపారు.ఒరుగల్లు లోని స్వయంభు దేవాలయం, ఏకశిలా కొండ,శ్రీ శంభు లింగేశ్వర స్వామి ఆలయం, కుష్మహల్, రాతికోట,మట్టి కోట వాటి విశిష్టతను తెలంగాణ పర్యాటక శాఖ గైడ్ రవి యాదవ్ వారికి చూపించుకుంటూ వివరించారు.నల్ల రాతి శిల్పాలను చూసి వారు అద్భుతమని కొనియాడారు.వారి వెంట అధికారులు కుమారస్వామి డివి రమణ మిల్స్ కాలనీ సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ రెవెన్యూ ,పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలు

వరంగల్ సిటి జనవరి21 ప్రభాతవార్త

మామునూరు పద్మశాలి పరపతి సంఘం,పద్మశాలి సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.అధ్యక్షులు మంద రామచంద్రం,పద్మశాలి సేవా కమిటీ సభ్యులు ఆడెపు రామ్ కిషన్,మోర వేణుమాధవ్,ఆడెపు శ్రీనివాస్,ఊరుగొండ శ్రీనివాస్,బండారి కోటేశ్వర్, ఎలిగేటి యాదగిరి లు కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు. పద్మశాలీయుల ఆరాధ్య దైవం శ్రీ భక్త మార్కండేయ మహర్షి మృకుండ మహర్షిమరుద్వతి దంపతుల తనయుడు కావున మార్కండేయుడు అని నామకరణం చేశారని తెలిపారు.సప్తమహా ఋషుల దీవెనలు పొంది బాల మార్కండేయునిగా యముని జయించి శివుని ఆశీస్సులతో చిరంజీవిత్వాన్ని పొందిన సద్గునుడు శ్రీ మార్కండేయుడు అని కొనియాడారు.భక్త మార్కండే జయంతి పర్వదినం సందర్భంగా ప్రపంచ మానవాళి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.



## కల్యాణలక్ష్మి చెక్కు అందజేత

గీసుగొండ ప్రభాతవార్త.



ఈరోజు మండలంలోని కొనాయమాకుల రైతు వేదికలో ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా గీసుగొండ గ్రామానికి చెందిన చిన్నగారి రజిత భర్త : సాయిబాబు వారి కూతురు పెండ్లికి వచ్చిన కల్యాణ లక్ష్మి చెక్కు ను తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో అధికార ప్రతినిధి చాడకొమురారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు తుమ్మలపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బీమగాని సౌజన్య , సర్పంచి వజ్ర రాజు, గీసుగొండ గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు దౌడు ప్రవీణ్ కుమార్ కాంగ్రేస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గంగాదేవి పల్లిని సందర్శించిన ఢిల్లీ సచివాలయ అధికారులు

గీసుగొండ ప్రభాతవార్త.




ఈరోజు కేంద్ర ప్రభుత్వ సచివాలయంలో పనిచేస్తున్న సెక్షన్ అధికారులు మన తెలంగాణ రాష్ట్రంలోని డాక్టర్: మర్రి చెన్నారెడ్డిమానవవనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ నిమిత్తము 70 మంది అధికారులు గంగాదేవి పల్లెను సందర్శించారు .శిక్షణలో భాగంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ , ప్రభుత్వ పథకాల అమలు తీరును అధ్యయనం చేయుటకు బుధవారము గ్రామమును సందర్శించినారు. గ్రామసర్పంచి ,కూసం స్వరూప రమేష్ ఖి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులోఎంపీ ఓ పాక్ శ్రీనివాసులు, మార్గం కుమారస్వామి, డిప్యూటీ డైరెక్టర్ భగవాన్ పాండ్యా, ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమోళి, కార్యదర్శి కడగండ్ల రమ్యకుమారి, గ్రామ ప్రజలు ,పెద్దలు పాల్గొన్నారు.

## వ్యాసరచన పోటీల సన్నాహక సమావేశం

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 21 ప్రభాతవార్త :

రాజనీతిశాస్త్రం విభాగంలో హెడ్ డాక్టర్ సంకినేని వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈనెల 23న ఉదయం 10 గంటలకు సెనేట్ హాల్‌లో కాకతీయ యూనివర్సిటీ ఆఫీస్ ఆఫ్ స్టూడెంట్స్ డీన్ ఎఫైర్స్ రాజనీతిశాస్త్ర విభాగం సంయుక్తంగా ఉపన్యాస పోటీలు నిర్వహించబోతున్నామని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని దీనిని సద్వినియోగం చేసుకోవాలని స్టూడెంట్ యూత్ ఆఫీసర్ డాక్టర్ బైరి నిరంజన్ సూచించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు యూనివర్సిటీ వైట్ ఛాన్సలర్ రిజిస్ట్రార్‌లచే సర్టిఫికెట్, మెమెంటో అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి సురేఖ

వరంగల్ సిటీ జనవరి 21 ప్రభాతవార్త



నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో కలిసి ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు మంత్రిని శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని దివ్యాంగుల సమస్యల గూర్చి వినతిపత్రం అందజేసి వివరించారు. ఈ సందర్భంగా ఎండి అజెమ్ మాట్లాడుతూ ప్రతి జిల్లాకు ఒక వికలాంగుల భవనం ఏర్పాటు చేయాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. వెంటనే మంత్రి వర్యులు స్పందించి జిల్లా కలెక్టర్ కి దివ్యాంగుల కమిటీ భవనానికి సంబంధించిన స్థలమును కేటాయించాలని ఆదేశాలు జారీ చేసారని అన్నారు. అనంతరం దివ్యాంగుల ఓటు బ్యాంకు ను గుర్తించి దివ్యాంగులకు రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో రాజకీయ అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే మేడారం జాతరలో దివ్యాంగులకు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయడం సంతోషమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కు కృతజ్ఞతలు తెలియజేసారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల వేణుగోపాల్, గడల రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బండారి మహేందర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, జిల్లా సహయ కార్యదర్శి చెన్నూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై మున్సిపల్ కార్పొరేషన్ ముందు ధర్నా

**ఎంసిపిఐయు వరంగల్ నగర కమిటీ**

వరంగల్ సిటి జనవరి21 ప్రభాతవార్త




గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డుల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి ఆద్వర్యం లో మున్సిపల్ కార్పొరేషన్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంసిపిఐయు వరంగల్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ పాల్గొని మాట్లాడారు.గ్రేటర్ వరంగల్ పరిధిలో గత 15 రోజుల నుండి సర్వేలు చేసి సమస్యలు ఉన్నాయని గుర్తించామన్నారు.వీటిని పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ మూలంగా అనేక కుటుంబాలు ముంపునకు గురైయ్యాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరద బాధితులకు నష్టపరిహారం అందించకుండా ప్రభుత్వ మొద్దు నిద్ర పోతుందని అన్నారు.వరంగల్ నగరంలో కోతులు,కుక్క లతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.ప్రజలకు వాటి నుండి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.డ్రైనేజ్ సమస్యలను,అంతర్గత రోడ్ల మరమ్మత్తులను పరిష్కరించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లు లు జాప్యం లేకుండా వెంటనే అందివ్వాలి,అలాగే దూపకుంట లోని డబుల్ బెడ్ రూం లను పేదలకు పంచాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సుమారు 27 నెలలు గడుస్తున్నప్పటికి ఇప్పటి వరకు కూడా ఆరు గ్యారెంటీల పథకం అమలు ఊసే లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు వరంగల్ నగర కార్యదర్శి వర్గ సభ్యులు నర్రా ప్రతాప్, ఎగ్గెని మల్లికార్జున్,మాలోత్ ప్రత్యూష,జిల్లా కమిటీ సభ్యులు ఏ నరసయ్య,ఎం ప్రభాకర,కనకం సంధ్య,ఖిలా వరంగల్ రంగశాయిపేట కరీమాబాద్ ఏరియా కార్యదర్శులు,సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# ఉజ్వల భవిత మీది.. భరోసా మాది: జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మహిళలు, పిల్లలకు వారి హక్కులు, భద్రత, ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమం ఉజ్వల భవిత మీది – భరోసా మాది అనే నినాదంతో రూపొందించిన ఈ కార్యక్రమాన్ని మొట్టమొదటి సారిగా పాలకుర్తి మండలం గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉజ్వల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, డీసీపీ రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. మహిళలు, పిల్లల హక్కులు, భద్రత, ఆరోగ్యం, విద్యపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాం ని ప్రతి బుధవారం జిల్లాలోని వివిధ పాఠశాలల్లో మహిళా, శిశుసంక్షేమశాఖ సమన్వయంతో పోలీస్‌శాఖ, విద్యాశాఖ,



వైద్యశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖలతోపాటు ఇతర సంబంధిత శాఖల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి, అభివృద్ధికి ఉజ్వల కార్యక్రమం ద్వారా ఐదుశాఖల సమన్వయంతో కృషి చేయన్నుట్లు తెలిపారు. ఆడపిల్లలకు విద్య అత్యంత ముఖ్యమని, పదవ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉత్తమఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రామస్థాయిలో అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంల సమన్వయంతో హెమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించి, రక్తహీనత ఉన్న మహిళలు, బాలికలకు అవసరమైన పోషకాహార కిట్లు అందించాలని సూచించారు.

**–సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి..: డీసీసీ రాజమహేంద్రనాయక్**

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని, వ్యక్తిగత వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని డీసీపీ రాజమహేంద్రనాయక్ సూచించారు. ఆన్‌లైన్ మోసాలు ఎదురైతే వెంటనే 1930నంబర్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. చివరగా జిల్లా కలెక్టర్, డీసీపీ విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడి, క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలియజేస్తూ విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వర్ధన్నపేట డివిజన్, స్టేషన్‌ఘన్పూర్ ఆర్డీఓ వెంకన్న, వైద్యాధికారులు, జిల్లా సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు ఘనంగా ఉండాలి

**- అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, జనవరి 21 ప్రభాతవార్త :

ఈనెల 26న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాట్లు ఘనంగా చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. బుధవారం గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల నిర్వహణపై అన్నిశాఖల అధికారులతో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని, వేడుకలు జరిగే ధర్మకంచలోని మినిస్టేడియంలో ఆర్ అండ్ బి అధికారులు తగు ఏర్పాట్లు చేయాలన్నారు. దేశభక్తి పాటలమీద ఆకట్టుకునే విధంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. వేడుకలకు హాజరయ్యే అతిథులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు సిబ్బంది అందరికీ ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్



అరేంజ్మెంట్స్, సౌండ్ సిస్టం, షామియానాలు, త్రాగునీరు, స్నాక్స్ అందించాలని, వేడుకలు జరిగే ప్రాంతంలో పోలీస్ సిబ్బంది భద్రత, ఫైర్ విభాగం, అధికారులు సంబంధిత సౌకర్యాలు కల్పించాలని సూచించారు. వివిధ శాఖలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అవార్డు కోసం ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రోటోకాల్ ప్రకారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం ఈనెల 28వ తేదీ నుండి 31వరకు ములుగు జిల్లాలో జరిగే మేడారం జాతరకి సంబందించిన పోస్టర్‌ని కలెక్టర్ అదనపు కలెక్టర్, డీసీపీ ఆవిష్కరించారు.

**– రోడ్‌భద్రత – డ్రగ్స్ నిరోధకంపై సమీక్ష..:**

రోడ్ భద్రత, డ్రగ్స్ నిరోధకంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను నిరోధించడంలో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలని, గ్రామ, మండల, జిల్లా స్థాయి నుండి డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలపైన అధికారులతో, ప్రజాప్రతినిధులతో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు, యువత కి అవగాహన కల్పంచాలన్నారు. నిరంతరం తనిఖీలు చేస్తు మాదకద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే నియమాలను, జాగ్రత్తలను అందరూ పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా హెల్మెట్ / సీట్ బెల్ట్ ధరించడం, వేగ పరిమితి పాటించడం, మద్యం సేవించి నడపకపోవడం, ఫోన్ వాడకుండా ఉండటం, ట్రాఫిక్ సంకేతాలను పాటించడం వంటి వాటిని డ్రైవర్లు, ప్రయాణీకులు, పాదచారులందరి బాధ్యతఅని, దీని ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. 1033 ఎమర్జెన్సీ, ప్రమాద హెచ్చరిక బోర్డులు పెట్టాలని, నిరంతరం పెట్రోలింగ్ చేయాలనీ, జాతీయ రహదారిపై లైటింగ్ ఇంకా ఇంప్రూవ్ అవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గోపిరాం, జడ్పీ సీఈఓ మాధురిషా, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవాలయంలో డీసీపీ ప్రత్యేకపూజలు



జనగామ కల్చరల్, జనవరి 21 ప్రభాతవార్త :

జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో మాఘమాసం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యగారు సాంబమూర్తి శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ, అభిషేకం, శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయంలోని లింగాభిషేకం తదితర ప్రత్యేక పూజా కార్యక్రమాలను డీసీపీ రాజమహేంద్ర నాయక్ నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక హారతి సమర్పించారు. మాఘమాస ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్-పెన్నులు వితరణ




నర్మెట, జనవరి 21 ప్రభాతవార్త :

నర్మెట మండలంలోని హనుమంతపూర్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు కీర్తి రమేష్ అధ్యక్షతన బుధవారం నల్గొండ బ్రదర్స్ ఫౌండేషన్ వారు 380పెన్నులు 76 వాటర్ బాటిల్స్ నల్లగొండ మాధవి–మహేందర్ దంపతుల కుమారుని జన్మదినం సందర్భంగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందుగ జ్యోతి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మంజుల, ఉపసర్పంచ్ మూల కిరణ్, మాజీ ఎంపీపీ తేజవత్ గోవర్ధన్, ఎంఈఓ ఐలయ్య, వార్డు సభ్యులు కొర్ర పాపన్న, కృష్ణ, జయరాం సిఆర్ పి రవీందర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## సంపూర్ణ మద్యపాన నిషేధం దిశగా చిన్నరాంచర్ల గ్రామం



బచ్చన్నపేట, జనవరి 21 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలంలోని చిన్నరాంచర్ల గ్రామం ఆదర్శ మార్గంలో పయనిస్తోంది. గ్రామాన్ని మద్యరహిత గ్రామంగా మార్చాలనే సంకల్పంతో గ్రామసభలో కీలక నిర్ణయం తీసుకున్నారు. బుధవారం గ్రామ సర్పంచ్ మహమ్మద్ ఆజం అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులందరి సమక్షంలో సంపూర్ణ మద్యపాన నిషేధానికి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామప్రజల ఆరోగ్యం, కుటుంబాల ఆర్థిక స్థితిగతులు, శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. వచ్చేనెల అనగా ఫిబ్రవరి 1వ తేదీ నుండి గ్రామంలో మద్యం విక్రయాలు, సేవనంపై పూర్తిస్థాయి నిషేధం అమల్లోకి వస్తుందని సర్పంచ్ స్పష్టం చేశారు. ఎవరైనా ఈ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, గ్రామ పంచాయతీ నిబంధనల ప్రకారం జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఈ నిర్ణయానికి గ్రామస్థులందరూ సహకరించి చిన్నరాంచర్లను మండలంలోనే ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దాలని సర్పంచ్ కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంత్రి యాదయ్య, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతిని ధులు, గ్రామ పెద్దలు భాగస్వాములయ్యారు. మహిళాసంఘం సభ్యులు ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ, మద్యం మహమ్మారి వల్ల చితికిపోతున్న ఎన్నో కుటుంబాలకు ఈ నిషేధం కొత్త వెలుగునిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## మున్సిపాలిటీ టికెట్ల ఎంపికలో కమిటీదే కీలకపాత్ర



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మున్సిపాలిటీ టికెట్ల ఎంపికలో స్క్రీనింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని, కమిటీదే కీలకమైన పాత్ర అని టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ సూచించారని జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, టీపీసీసీ సభ్యులు లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ తరుపున పోటీచేసే అభ్యర్థుల ఎంపిక కోసం టీసీసీ ఆధ్వర్యంలో స్క్రీనింగ్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ తెలియచేశారన్నారు. పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కమిటీ ఏర్పాటులో ప్రతీ పార్లమెంట్‌కు ఇన్‌చార్జి మంత్రి చైర్మన్‌గా, పార్లమెంట్ పరిధిలోని డీసీసీ అధ్యక్షులు కన్వీనర్‌లుగా, పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎంపీ, ఎమ్మెల్యేలు, పోటీచేసిన అభ్యర్థులు, సీనియర్ నాయకులతో కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కాగా, టికెట్ల ఎంపికలో ఈ కమిటీదే కీలకమైన పాత్ర ఉంటుందని వారు ప్రకటనద్వారా తెలియచేశారు.

## ఖోఖోలో జిల్లాస్థాయిలో కట్కూరు బాలికల ప్రతిభ



బచ్చన్నపేట, జనవరి 21 ప్రభాతవార్త :

ఖోఖోలో కట్కూరుకు చెందిన విద్యార్థినిలు జిల్లా మొదటి బహుమతి సాధించారు. ప్రధానమంత్రి సంసాద్ భువనగిరి పార్లమెంటు మహా క్రీడోత్సవంలో జనగామ జిల్లా ఇన్‌చార్జిగా కట్కూర్ బల్ల శ్రీనివాస్, పిఈటి మానుపాటి శ్రీహరి ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడలలో కట్కూరు తరపున ఖోఖో బాలికలు ఉత్కంఠ భరితంగా ఆడి జిల్లాలో మొదటి బహుమతి 50వేల ప్రైజ్ మనీ గెలుచుకున్నారు. ఖోఖోలో జిల్లాస్థాయి ప్రతిభ ప్రదర్శించి ఖోఖోటిం బాలికలను కట్కూర్ గ్రామ ప్రజలు అభినందించారు.

# మా గ్రామ సమగ్ర అభివృద్ధి లక్ష్యం..!

**- సర్పంచ్ మచ్చిక రవీందర్ గౌడ్**

**నల్లబెల్లి, జనవరి 21,ప్రభాతవార్త**

గ్రామస్తుల సహకారంతో మా గ్రామాన్ని సమగ్ర అభివృద్ధి చేయడమే లక్ష్యమని మండలంలోని ముచ్చింపుల తండా గ్రామ సర్పంచ్ మచ్చిక రవీందర్ గౌడ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ గత ఐదు రోజుల నుండి ముచ్చింపుల తండా నుండి బోలోనుపల్లి గ్రామం వరకు,అదేవిధంగా తమ గ్రామం నుండి ముచ్చింపుల గ్రామం వరకు ప్రధాన రహదారి ఇరువైపులా ఏపుగా పెరిగినటువంటి పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు, తమ గ్రామంలో కనీస వసతుల కల్పన లక్ష్యంగా తమ పంచాయతీ పాలకమండలి ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో మండలంలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం తమ లక్ష్యమన్నారు. అనంతరం అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గూగులోతు శోభన్ వార్డు సభ్యులు రావమ్మ రాంసింగ్. బానోతు రాము భూక్య శ్రీలత శ్రీనివాస్. కాలువ రాంరెడ్డి. ఆంగోత్ లలిత అనిల్, ఆంగోత్ వసంత వీరన్న. కేలోత్. సుమన్. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**-నూతన కమిటీకి ఘన సన్మానం...**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన ముచింపులతండా గ్రామ సర్పంచ్ మచ్చిక రవీందర్ గౌడ్ తో పాటు ఉప



సర్పంచ్ గుగులోత్ శోభన్, వార్డు సభ్యులకు స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజేత ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం బుధవారం చేపట్టారు. అనంతరం పాఠశాల అభివృద్ధితోపాటు గ్రామ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పద్మజ,చంద్రశేఖర్ గౌడ్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు రాజమణి,ఆయా రమ, సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి పనులు



**నల్లబెల్లి, జనవరి 21, ప్రభాతవార్త**

మద్ది మేడారం జాతరలో భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి పనులను చేపట్టినట్లు జాతర చైర్మన్ పబ్బు రాజేష్ పేర్కొన్నారు.బుధవారం మండలంలోని నాగరాజుపల్లె శివారు మద్ది మేడారం జాతరలో భక్తుల సౌకర్యార్థం జాతరకు వచ్చే ప్రధాన రహదారి అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు చైర్మన్ పబ్బు రాజేష్ పేర్కొన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారాలతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగరాజుపల్లి సర్పంచ్ ఎరుకల లలిత రఘున,పంచాయతీ కార్యదర్శి విష్ణు,స్థానికులు ఎండి సర్వర్, నరేష్, అవినాష్, హర్షవర్ధన్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో మానసిక దృఢత్వం పెంపొందించేందుకు స్ఫూర్తి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద**

**నర్సంపేట,జనవరి 21,ప్రభాతవార్త**

విద్యార్థుల్లో జీవన నైపుణ్యాల వృద్ధికి, మానసిక దృఢత్వాన్ని పెంపొందించడానికే "స్ఫూర్తి" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద అన్నారు.బుధవారం వరంగల్ జిల్లా నర్సంపేట సాంఘిక సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో జరిగిన స్ఫూర్తి కార్యక్రమంలో కలెక్టర్ సత్య శారద, సర్వే ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు శ్రీనివాసులు, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలతలతో కలసి హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి వారు భవిష్యత్తులో ఏం కావాలనుకున్నారో అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యయాన్ని నిర్దేశించుకొని దానికనుగుణంగా క్రమశిక్షణతో ఇష్టపడి చదవి ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని అన్నారు. మానసిక దృఢత్వాన్ని కల్పించే రెండు వీడియోలను ప్రదర్శించి అందులో ఉన్న నీతిని కలెక్టర్ విద్యార్థుల నుండి రాబట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూనిసెఫ్, యునెస్కో, డబ్ల్యూహెచ్ఓ, ప్రపంచ ఆరోగ్య సంస్థ బాల బాలికల జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొనుటకు రూపొందించిన



అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ స్ఫూర్తి కార్యక్రమంలో విద్యార్థులకు వివరించడం జరిగిందని తెలిపారు.విద్యార్థులు భయం వీడితే ఏదైనా సాధించగలరని జిల్లా స్థాయి లో పిల్లల్లో ఆత్మస్థైర్యాన్ని నెలకొల్పే విధంగా ప్రేరణ కలిగిస్తున్నామని తెలిపారు.విద్యార్థులలో ధైర్యం లోపించడం వలన సరైన విద్యను అభ్యసించలేకపోతున్నారని, సమాజంలో జరుగుతున్న ప్రతి విషయం పట్ల ధైర్యం ప్రదర్శించినప్పుడే విద్యార్థుల్లో నిజమైన సృజనాత్మకత వెలుబడుతుందన్నారు.ఆరోగ్యకరమైన పిల్లలను నిర్మించడానికి, శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధిపై దృష్టి సారించి ఈరోజు స్ఫూర్తి కార్యక్రమం ద్వారా నేడు దాదాపు 111 పాఠశాలల్లో జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, విశ్రాంత ఉపాధ్యాయులు, వివిధ రంగాల నిష్ణాతులతో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలు, పోటీతత్వం, అడ్డంకులు, సవాళ్లు, సమయం స్ఫూర్తి, ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకోవడం పై వివరించడం జరిగిందన్నారు.విద్యార్థి వారి నుండి భయాన్ని తొలగిస్తే వారు మరింత సృజనాత్మకంగా మరియు తెలివిగా తీర్చి దిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.అంతకుముందు ఉపాధ్యాయులు హాజరు రిజిస్టర్, ఫిర్యాదుల పెట్టెలో ఫిర్యాదులను, మధ్యాహ్న భోజనం, పాఠశాలలో తరగతిగదులు,పరిసరాలు పరిశీలించారు. ఏమైనా మరమ్మతులు ఉన్నచో చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులకు మెరుగైన విద్య బోధించాలన్నారు.ఏమైనా సమస్యలుంటే నేరుగా ఫిర్యాదుల పెట్టెలో వేయాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. మెనూ పాటిస్తూ నాణ్యతతో కూడిన రుచికరమైన భోజనం అందించాలన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు బ్లాంకెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు సీఎం సహాయనిధి అండ



**నల్లబెల్లి, జనవరి 21, ప్రభాతవార్త**

అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా ఉంటుందని నందిగామ గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జంగిలి మోహన్ లు పేర్కొన్నారు. నందిగామ గ్రామానికి చెందిన కొల్లూరు అశోక్ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోగా వారికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో రూ. 27000/ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గాజుల పాడినవి దూడల రమేష్,వైనాల పవన్, గుగులోతు రఫీద్ నాయక్,హరినాథ్, తదితరులు పాల్గొన్నారు.

# చదువు జీవిత అభ్యున్నతికి తోడ్పాటునందిస్తుంది

**నర్సంపేట,జనవరి 21,ప్రభాతవార్త**

చదువు జీవిత అభ్యున్నతికి తోడ్పాటునందిస్తుందని ఎంఈఓ కొర్ర సారయ్య అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జడ్పీహెచ్ఎస్ గురిజాలలో ప్రధానోపాధ్యాయులు పాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన స్ఫూర్తి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాన సందేశకులుగా విచ్చేసిన నర్సంపేట మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చిన్ననాటి నుండే చక్కటి క్రమశిక్షణను అలవర్చుకుని జీవిత లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకొని పట్టుదలతో చదువుకుంటే భావి జీవితం ఉన్నతంగా ఉంటుందని ఉద్బోధించారు. చదివే ఆస్తి, చదివే గౌరవం, చదివే సర్వస్వం అని వివరిస్తూ చదువు ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులను నింపుతుందని భవిష్యత్తు జీవితాన్ని అత్యున్నతంగా తీర్చిదిద్దుతుందని ఉదాహరణ సహితంగా వివరించారు. గొప్పవాళ్ళ జీవిత చరిత్రలను చదవాలని చదువుకు ధనికా బీద కుల మత వర్గ వర్ణ తేడాలు ఉండవని వీటన్నింటినీ అధిగమించడానికి చదువు ఒక్కటే తోడ్పడుతుందని అన్నారు. చక్కటి జీవన




నైపుణ్యాలను పెంపొందించుకొని, మానవీయ విలువలను కలిగిన గొప్ప వ్యక్తులుగా సమాజా సేవకులుగా భావి భారత నాయకులుగా ఎదగాలని ఉద్బోధించారు.జీవన గమనంలో కష్టనష్టాలను విశ్లేషించుకుంటూ ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎదిరించగలిగే ధైర్యాన్ని కలిగి ఉండాలని గెలుపు ఓటములు సహజమని సానుకూల ధోరణితో ప్రయత్నిస్తే సాధ్యం కానిది ఏదీ లేదని ఎంతోమంది గొప్పవారు కష్టాల కడలిని దాటి అత్యున్నత స్థితికి చేరుకొని మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచారని పేర్కొన్నారు. జెడ్పిహెచ్ఎస్ గురిజాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు చూపిన సన్మార్గంలో ముందుకు వెళ్లి వారి బోధన పరిమళాలను ఆస్వాదించి తల్లిదండ్రులు సమాజము గర్వించే ప్రయోజకులుగా ఎదగాలని నిర్దేశించారు. ఎంఈఓ గారి సందేశం అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ ఈరోజు స్ఫూర్తిదాయకమైన రోజు అని ఎన్నో తెలియని విషయాలను జీవితానికి అవసరమైన సన్నివేశాలను ఉదాహరణ సైతంగా ఈ స్ఫూర్తి కార్యక్రమం లో ఎంఈఓ గారు మాకు అందించారని తెలియజేశారు.ప్రధానోపాధ్యాయులు పాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చిన్నారి విద్యార్థిని విద్యార్థులు అకుంఠిత దీక్షతో క్రమశిక్షణతో చదువుకొని చదువుకున్న పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు గ్రామానికి దేశానికి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి అర్పిత, ఈ చంద్రశేఖర్, ఎం ఏ సాదత్, ఏ చంద్రకళ, ఎండి రాయబోస్, ఎం నాగరాణి, బి రవి కుమార్, బి రవీందర్, బి రమేష్, ఎం రాజేష్, సిహెచ్ సంతోష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కి కృతజ్ఞతలు

**నర్సంపేట,జనవరి 21,ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ డా.సత్యశారదకి ఏబిఎస్ఎఫ్,స్వేరోస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.బుధవారం నర్సంపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ గత 20 రోజుల క్రితం వరంగల్ జిల్లాలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, సంక్షేమ వసతి గృహాలలో చలి తీవ్రత విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ప్రజావాణిలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద దృష్టికి తీసుకువెళ్లగా కలెక్టర్ స్పందించి బుధవారం అన్ని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసినందుకు ఎబిఎస్ఎఫ్, స్వేరోస్ సంఘాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రఘు, మురళి, శ్రీధర్ వినయ్ రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**
**కొడవటంచ దేవస్థాన నిర్మాణ పనులను పరిశీలన**



రేగొండ జనవరి21 ప్రభాతవార్త : మండలంలోని కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని వివిధ శాఖల అధికారులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశించారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేకి స్వామి వారి తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఆలయంలో జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని గుత్తేదారులకు సూచించారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. ఆలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించినట్లు పేర్కొన్న ఎమ్మెల్యే, ఈ ఆలయం గ్రామ ప్రజల ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందాలన్నారు. పనుల్లో జాప్యం లేకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. ఆలయ పునః ప్రతిష్టాపన మహోత్సవంలో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా మార్కండేయ జయంతి వేడుకలు

రేగొండ జనవరి21 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని పద్మశాలిల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎలాగొండ రాజేంద్రప్రసాద్ ఆదేశల మేరకు పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మంతెన సతీష్ ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కుల పెద్దలు నామల రమేష్, మాచర్ల స్వామి, మంతెన మొగిలి పాల్గొని శ్రీ భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రహ్మ తన నుదుటిన 16 సంవత్సరాల ఐషు ఇచ్చినప్పటికీ తను శివారాధన భక్తిశ్రద్ధలతో నియమ నిష్టలతో గురువుల పట్ల విధేయలతో యమధర్మరాజుని ఎదిరించి చిరంజీవి గా నిలిచాడు అని అన్నారు. మార్కండేయ పురాణం రాసి నేడు మానవజాతికి ఆదర్శ ప్రాయుడయ్యాడని , నేడు మార్కండేయ పద్మశాలి నేతన్నల కులదైవంగా పూజలందుకుంటున్నాడని కొనియాడారు. మార్కండేయ స్వామి స్ఫూర్తితో ప్రతి ఒక్కరు పట్టుదలతో విజయం సాధించాలని ఈ సందర్భంగా కుల సంఘం నాయకులకు భక్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు ఎల్దండి నరేష్, పద్మశాలి సంఘం నాయకులు కటకం రాజు, మంతెన సంపత్, మధుకర్, మాచర్ల లింగమూర్తి, కటకం సంపత్, మాచర్ల లింగమూర్తి, మార్త రాజు, బత్తుల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గర్భకోశవ్యాధుల చికిత్స శిబరంను ప్రారంబించిన సర్పంచ్

మొగుళ్లపల్లి, జనవరి21, ప్రభాత వార్త: మండలంలోని ములకలపల్లి గ్రామంలో పశుగాణభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధశాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశవ్యాధుల చికిత్స శిబిరాన్ని గ్రామ సర్పంచ్ నాంపల్లి శ్రీవాణి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల పశువైద్య అధికారి డాక్టర్ రాకేశ్ శర్మ మాట్లాడుతూ రైతులు గోపాలమిత్రుల సేవలు వినియోగించు కోవాలని పశువులు యద కు వచ్చినపుడు కృత్రిమ గర్భధారణ చేయించాలని పశుగ్రాసలు సాగు చేసుకోవాలని, దూడలకు నట్టల నివారణ మందులను త్రాగించుకోవాలని,లింగ నిర్దరిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయడం వలన మేలు జాతి ఆడ దూడలు పుట్టడం జరుగుతుందని తెలిపారు.కావున లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయించాలని, గర్భకోశవ్యాధుల శిబిరంలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ శిబిరాలలో 65పాడి పశువులకు గర్భధరణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను, దూడలకు నట్టల నివారణ మందులను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీలం రాజు, మాజీ సర్పంచ్ చదువు అన్నారెడ్డి, గోపాలమిత్ర సూపెర్వైసోర్ ప్రకాష్ రెడ్డి, గోపాలమిత్రులు శ్రీనివాస్, రాజేందర్, కుమార్, చిరంజీవి సిబ్బంది అశోక్, తిరుపతి పాల్గొన్నారు



# సింగరేణి అవినీతిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

భూపాలపల్లి, జనవరి 21, ప్రభాతవార్త



బొగ్గు గనుల కేటాయింపులో జరిగిన భారీ కుంభకోణంపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని భూపాల్ పల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణిలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూభూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని సింగరేణి ఓపెన్ కాస్ట్ మరియు అండర్ గ్రౌండ్ మైన్స్‌లలో పనిచేస్తున్న కార్మికులతో కలిసి సింగరేణి పరిరక్షణ కోసం కథం తొక్కడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలో జరుగుతున్న అవినీతిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణిలో కొత్త నిబంధనల పేరుతో "సైట్ విజిట్" వ్యవస్థను ప్రవేశపెట్టి, అవినీతికి ఆస్కారం కల్పిస్తున్నారని ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారంపై తక్షణమే సిట్టింగ్ జడ్జి ద్వారా న్యాయ విచారణ జరిపి, అవినీతికి పాల్పడిన వారందరినీ గుర్తించి కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. సింగరేణి అవినీతిపై మా పార్టీ నాయకుడు హరీష్ రావు లేవనెత్తిన అంశాలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. నిజంగా ఈ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీకి, బీజేపీ పార్టీకి సంబంధాలు లేకపోతే, సీబీఐ విచారణతో పాటు సిట్టింగ్ జడ్జి ద్వారా న్యాయ విచారణకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలా చేయకపోతే కాంగ్రెస్ - బీజేపీ పార్టీల అవినీతి బంధాన్ని ప్రజల ముందు బట్టబయలు చేస్తామని, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలను ఎండగడతామని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం, ప్రజల పక్షాన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్, తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బడితెల సమ్మయ్య, సదానందం సుదర్శన్ గౌడ్, భూపాలపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్, పిన్ రెడ్డి రాజిరెడ్డి, గడ్డం కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

రేగొండ జనవరి 21 ప్రభాతవార్త :



మండల కేంద్రంలో బుధవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని పద్మశాలి కుల పెద్దలు నామాల రమేష్ భవనంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మంతెన సతీష్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ఎల్దండి నరేష్ చేతుల మీదుగా పద్మశాలి నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పద్మశాలి హక్కులకు ప్రతి ఒక్కరు కలిసి ముందుకు రావాలని, అన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ఫలాలని మన కుల సభ్యులకు అందే విధంగా కృషి చేస్తానని, అలాగే క్యాలెండర్ ఆవిష్కరణకి విచ్చేసిన బీసీ బంధువులకు పద్మశాలి కుటుంబ సభ్యులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు కటకం రాజు, మంతెన సంపత్, మధుకర్, మాచర్ల లింగమూర్తి, కటకం సంపత్,బత్తుల ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి

భూపాలపల్లి, జనవరి 21, ప్రభాతవార్త



పద్మశాలీల ఆరాధ్య దైవమైన శ్రీ భక్త మార్కండేయ జన్మదిన పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు తౌటమ్ ప్రభాకర్ శ్రీ భక్త మార్కండేయ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు శేఖర్ నాని, జిల్లా నాయకులు గోరంటల విక్రమ్ సేన, క్యాతం మహేందర్, క్యాతం వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి కూచన కిషన్ ప్రసాద్, బొద్దుల శంకర్, పట్టణ నాయకులు పాసి కంటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేశాం.. ఓట్లు అడుగుతున్నాం

భూపాలపల్లి, జనవరి 21, ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన భూపాలపల్లి పట్టణంలోని 9వ వార్డులో నిర్వహించిన బస్తీబాట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకే మళ్లీ శంకుస్థాపనలు చేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు వేసే ఓటే అధికార పార్టీకిచ్చే సరైన సమాధానం కావాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఒక్కటీ అమలు కాలేదని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు శక్తితో అధికార పార్టీ వైఫల్యాలకు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకోవాలి

**-జిల్లా అధనపు**

**కలెక్టర్ అనిల్‌కుమార్**

మహబూబాబాద్ క్రైమ్, జనవరి 21, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల నివారణకు సంబందిత అన్ని విభాగాలు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అన్ని విభాగాల అధికారులు వస్తృత ప్రచారం కల్పించి ప్రమాదాల నివారణకు కృషిచేయాలన్నారు. జిల్లాలో మరిపెడ, కురవి, తొర్రూరు, నెల్లికుదురు,



బయ్యారం మండలాల్లో జాతీయ రహదారులపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల నివారణ కోసం చిన్నచిన్న రోడ్డు మరామత్తులు ఉంటే వెంటనే సరిచేయాలని, విషయ సూచికలను ఏర్పాటు చేయాలని తదితర సూచనలు చేశారు. స్కూల్ బస్‌ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టి ఫిట్‌నెస్ ఉందో లేదో తనిఖీ చేయాలన్నారు. నేషనల్ హైవే, మున్సిపల్, పంచాయతీ రాజ్ రోడ్లుభవనాల శాఖ రహదారుల వెంబడి బ్లాక్‌స్పాట్ గుర్తించి నివారణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. డిఎస్పి తిరుపతిరావు, ఆర్టీవో జైపాల్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి పిఆర్ ఈఈలు భీమ్లానాయక్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## బుద్దారంలో ఉచిత గర్భకోశ శిబిరం

గార్ల, జనవరి 21, ప్రభాతవార్త:



మండలంలోని బుద్దారం గ్రామంలో వరంగల్ పశుగణాభివృద్ధి సంస్థ, మహబూబాబాద్ పశుసంవర్ధకశాఖ, మైక్రో ల్యాబ్స్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించగా గ్రామ సర్పంచ్ బానోత్ రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బోడేపూడి కిరణ్‌కుమార్, సంపత్‌రావులు మాట్లాడుతూ లింగ నిర్ధారణ వీర్యం ద్వారా పశువులకు కృత్రిమ గర్భధారణ చేయించడం ద్వారా 90శాతం ఆడదూడలు జన్మించే అవకాశం ఉందని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. 42ఎదకు రాని పశువులకు చికిత్స, 3పశువులకు కృత్రిమ గర్భధారణ, 15పశువులకు చూడి పరీక్షలు, 46దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ, 43పశువులకు సాధారణ చికిత్సలు చేశారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రావూరి వెంకట్రాం నర్సయ్య, గార్ల, బలపాల పశువైద్యాధికారులు డాక్టర్ సురేష్‌కుమార్, డాక్టర్ అశోక్, పశువైద్య సిబ్బంది శేఖర్, చందులాల్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ అనిల్‌రావు, గోపాలమిత్రలు నగేష్, సంజీవ్, రవి, విశాల్, మైక్రోమ్యాక్స్ ప్రతినిధి నవీన్, రైతులు బిక్షం, శ్రీను, రమణయ్య, రాము పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి

మహబూబాబాద్ టౌన్, జనవరి 21, ప్రభాతవార్త:




పదవి విరమణ చేసిన ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని రేవా జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ కోరారు. బుధవారం ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డికి సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే నగదుతో మిగిలిన జీవితాంతం సంతోసంగా జీవించాలనుకున్నామని ప్రభుత్వం పదవి విరమణ పొందిన వారికి బకాయిలు చెల్లించకుండా మొండిచేయి చూపిందన్నారు. అనేక మంది పదవి విరమణ పొందిన వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులో కూరకపోయారని తక్షణమే బకాయిలను చెల్లించేలా చూడాలని ఎమ్మెల్సీని కోరగా స్పందించిన ఎమ్మెల్సీ త్వరలో బకాయిలు చెల్లించే విధంగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. గుండు లక్ష్మణ్, వైవీ, రామచంద్రరావు, గఫర్ తదితరులు పాల్గొన్నారు.

## పేద బ్రహ్మణులకు సామాజిక పెన్షన్ ఇవ్వాలి

బయ్యారం, జనవరి 21, ప్రభాతవార్త:



ప్రపంచంలో మానవ మనుగడ ఉన్నంతకాలం సనాతన ధర్మం ఉంటుందని సనాతన ధర్మాన్ని నమ్ముకొని అర్చకులు విరామం లేని సేవ చేస్తూ వారి బ్రతుకు జీవన పోరాటం సాగిస్తున్నారని అనంతాద్రి దేవాలయ అర్చకులు విశ్వహిందు పరిషత్ బ్రహ్మణ జిల్లా అధ్యక్షుడు విజయచార్యులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బ్రహ్మణులకు సామాజిక పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అర్చకత్వం అంటే ఉద్యోగం లేకుండా, విరామం లేకుండా నిత్యం ప్రజల కోసం పనిచేసే అర్చకులు అనేక బాధలలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమాజంలో అర్చకులు మనో వేదనతో బ్రతుకుతున్నారని విశ్వహిందు పరిషత్ బ్రహ్మణ జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన చార్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ముహుర్తాలు లేని సమయంలో అర్చకులను మందలించే వారుండరని, మిగతా సమయంలో భక్తుల కానుకలమీదే ఆధారపడుతున్నామన్నారు. ప్రభుత్వం అర్చకులను గుర్తించి నెలవారి పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## శాస్త్రీయంగా జంతుగణన చేయాలి

బయ్యారం, జనవరి 21, ప్రభాతవార్త:



మండలంలో జిల్లా అటవీశాఖ అధికారి విశాల్ బత్తుల, ఎఫ్‌డీఓ వెంకటేశ్వర్లు, ఎఫ్‌ఆర్‌ఓ సువర్చాలతో కలసి మొట్లతిమ్మాపురం ఇస్ట్ బీట్‌లో నీలామావి తొగు అభయారణ్యం ట్రయిల్‌పాత్ చేస్తూ అటవీ ప్రాంతంలో శాస్త్రీయ పద్ధతిలో జరుగుతున్న జంతు గణనను బుధవారం పరిశీలించారు. నాలుగేళ్లకు ఒకసారి జరిగే ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అటవీ ప్రాంతంలో ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా శాస్త్రీయంగా జంతువులను గణన చేసేందుకు అధికారులు కృషిచేయాలని జిల్లా అటవీశాఖ అధికారి సూచించారు. ఈ సందర్భంగా పులులు, ఎలుగుబంట్లు, నీల్గాయి, కొండ గొర్రె తదితర జంతువుల పాదముద్రలను విసర్జితాలు, జంతువుల వెంట్రుకలు, గోళ్లు, తదితరాలను ఏం స్ట్రిప్ యాప్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బిఒ శంకర్, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

గార్ల, జనవరి 21, ప్రభాతవార్త:




రహదారుల భద్రతపై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సాయికుమార్ అన్నారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక పోచారం ఆటో స్టాండ్ వద్ద అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించి ఆటో డ్రైవర్లకు, ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. ప్రమాదం జరిగిన సమయంలో ప్రాణాలను కాపాడే ముఖ్యమైన రక్షణ చర్యలను వివరించారు. మద్యం సేవించి వాహనం నడుపడం వల్ల తీవ్ర ప్రాణనష్టం సంభవించే అవకాశాలున్నాయన్నారు. అతివేగంతో వాహనాలు నడుపకుండా వేగ నియంత్రణ పాటించాలని, వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదన్నారు. మీడియా, పోలీసుల సమన్వయంతోనే రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై వెంకటరెడ్డి, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, ప్రముఖులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## యూనాని వైద్యశాలను పరిశీలించిన సర్పంచ్

**-శాంతి కిషన్‌నాయక్**


బయ్యారం, జనవరి 21, ప్రభాతవార్త:



బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ యునాని వైద్యశాలను సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబందించిన సమస్యల గురించి డాక్టర్ శంకర్‌ని అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు డాక్టర్ శంకర్ మాట్లాడుతూ ఆసుపత్రికి సంబందించి వర్షాకాలంలో స్లాబ్ కురుస్తుందని, అలాగే ఫర్నిచర్, నీళ్ల సమస్య ఉందని సర్పంచ్‌కి తెలిపారు. అనంతరం సర్పంచ్ దంపతులను డాక్టర్ శంకర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, మల్లయ్య, అశోక్, మోహన్‌కుమార్, దేవేంద్ర, యోగా శిక్షకులు పావని, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అత్తింట్లో అల్లుడు దొంగతనం

బయ్యారం, జనవరి 21, ప్రభాతవార్త:



బయ్యా రం మండలంలోని సంతులాల్‌పొడు గ్రామ పంచాయతీ పరిధిలో గోలి కలమ్మ ఇంట్లో ఈ నెల 19న దొంగతనం జరిగి ఒకటిన్నర తులాల బంగారం పోవడంతో బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ రవీందర్ తెలిపారు. ఎస్సై తిరుపతి విచారణ చేసి కేసు చేదించారు. కారేపల్లి గ్రామానికి చెందిన దారా రాంబాబు అత్తింట్లో అల్లుడే దొంగతనం చేసినట్లుగా గుర్తించి అతనిపై కేసు నమోదు చేసి బుధవారం రిమాండ్ చేసినట్లు సీఐ తెలిపారు.

# బయ్యారంలో ఘనంగా మార్కండేయ జయంతి

**బయ్యారం, ప్రభాత వార్త, జనవరి 21.**

బయ్యారం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగ్గతండా సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ పాల్గొన్నారు. భక్త మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక పద్మశాలి సంఘం ఫంక్షన్ హాల్ లో బయ్యారం మండల పద్మశాలి సంఘం వారు ఘనంగా జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్త మార్కొండేయ కమిటీ వ్యవస్థాపకులు అనబత్తుల అంతయ్య, పద్మశాలి బయ్యారం మండల అధ్యక్షులు చలమళ్ళ నాగేశ్వర్ రావు, గ్రామ శాఖ అధ్యక్షులు గడదాసు వెంకన్న ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గతండా గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి, వార్డు సభ్యులు వట్టం సావిత్రి, ఈసం పావని, కొండపల్లి లక్ష్మి, తునికిపాటి అనూష, తమ్మిశెట్టి రాందాస్, తునికిపాటి నాగేందర్, బానోత్ అజయ్, మోరం ప్రభాకర్, కొదుమూరి యాకంభ్రం, గుంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల యోజన పథకంలో గ్యాస్‌స్టవ్ ల పంపిణి

*నెల్లికుదురు,జనవరి 21,ప్రభాత వార్త*



మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాసులను స్థానిక సర్పంచ్ మాదరి ప్రశాంత్ చేతులమీదుగా లబ్దిదారులు నర్సింగ మానస శ్రీకాంత్ గారికి శ్రీధర్ ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా గ్యాస్ పొయ్యిని పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ఉచితంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన పథకాన్ని పేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ దారం సందీప్, స్థానిక వార్డు మెంబర్ అరపెల్లి వినోద్, మరియు అరపెల్లి పవన్ కుమార్,అరపెల్లి వేరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడు కుటుంబానికి అండగా బాల్య మిత్రులు....

### 50 వేలు డిపాజిట్ చేసిన మిత్రులు

*తొర్రూరు జనవరి 21 ప్రభాతవార్త*

మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన నాగుల్ మీరా ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. చర్లపాలెం హైస్కూల్ లో చదివిన బాల్యమిత్రుడి కుటుంబానికి అండగా నిలిచి మానవత్వంతో మిత్రుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు 20072008 బ్యాచ్ కి చెందిన 10వ తరగతికి బాల్య మిత్రులు వాట్సాప్, స్టేటస్ చూసుకొని సహాయం చేయడానికి ముందుకు వచ్చారు.మిత్రుడి కుటుంబ భవిష్యత్ భద్రతను దృష్టిలో పెట్టుకొని రూ.50 వేల రూపాయలు సమీకరించి మిత్రుడు కుమారులు రియాన్, సోహెల్ పేర్ల మీద పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు.ఈ సహాయం కుటుంబానికి కొంతమేర ఆర్థిక భరోసా కల్పించడమే కాకుండా, స్నేహబంధాల గొప్పతనాన్ని మరోసారి చాటిచెప్పారు.అనంతరం పాస్ బుక్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు దొంతోజు వెంకటేష్,ఎనమాల రాకేష్, ఎల్పుకొండ రాంబాబు,అనుమాండ్ల గౌతమ్ రెడ్డి,నరేందర్,నీరజ,సరిత, ఎడ్ల రమ్య, శ్రీనివాస్, కుటుంబ సభ్యులు నస్రీన్,లతిబ్బి,3వ వార్డు సభ్యులు ఎనమాల లక్ష్మీ ప్రసన్నకుమార్, సుశ్రుత ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎనమల రవి,డాక్టర్ షేక్ అలీ, షరీఫ్,మనో,సమీర్ తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల ప్రవేశ పరీక్షపై అవగాహన సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్య

*ఇనుగుర్తి, జనవరి 21, ప్రభాతవా*

ఇనుగుర్తి మండలం లోని చిన్న నాగారం గ్రామంలో గురుకుల పాఠశాలల ఉమ్మడి ప్రవేశ పరీక్ష 2026 విద్యార్థులకు మరియు తల్లితండ్రులకు బుధవారం నాడు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఇనుగుర్తి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల



ప్రిన్సిపల్ జి.జయశ్రీ, గ్రామ సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్యలు గ్రామంలోని పలు వీధులలో మరియు ప్రధాన కూడలిలో ప్రవేశ పరీక్షకు సంబంధించిన వివరాలతో కూడిన ఫ్లెక్సీని ప్రదర్శిస్తూ.. ప్రజలకు అవగాహన కల్పించారు. సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం సకల సదుపాయాలతో గురుకుల పాఠశాలలు నిర్వహిస్తున్నారని, కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా నిష్ణాతులైన అధ్యాపకులతో అందజేస్తున్నారని, ఇలాంటి సదావకాశాన్ని అర్హులైన విద్యార్థులు ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ జయశ్రీ మాట్లాడుతూ.. గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన విద్యార్థినులు 5 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు ఖాళీల కొరకు ప్రవేశాల కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 25 వ తేదీ వరకు అవకాశం ఉందని అర్హులైన విద్యార్థులు సరైన సమయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుమ్మనపల్లి సతీష్, గ్రామస్తులు, యునకులుడు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలి : సీపీఎం

*ఇనుగుర్తి, జనవరి 21, ప్రభాతవార్త:*

ఇనుగుర్తి మండల కేంద్రంలోని చిన్న నాగారం గ్రామంలో గృహలక్ష్మి పథకంలో ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులను సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు కలిశారు. అనంతరం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నెల్లికుదురు మండలం నాగారం గ్రామంలో గృహలక్ష్మి పథకంలో సెప్టెంబర్ 9 2023 నాటికి ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు అప్పటి నెల్లికుదురు ఎంపీడీవో గృహలక్ష్మి పథకం కింద రెండు రూముల ఇల్లు నిర్మించుకోవడానికి మూడు లక్షల రూపాయలు ప్రొసీడింగ్ కాపీలను గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యదర్శి ద్వారా లబ్ధిదారులకు అందజేయడమైనది. ప్రొసిడింగ్ వచ్చిన లబ్ధిదారులు బయట నుండి అప్పులు తెచ్చి రెండు రూముల ఇంటిని నిర్మించుకున్నప్పటికీ అప్పటి అధికారుల నిరక్ష్యం వల్ల బిల్లులు రాలేదని బిల్లులు చెల్లించని అప్పటి అధికారులపై చర్యలు తీసుకోవాలని, 2023 నుండి 2025 వరకు లబ్ధిదారులకు ఇంటి బిల్లులు రాక బయట అప్పులు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంలోనైనా గృహలక్ష్మి పథకంలో ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు తక్షణమే బిల్లులు చెల్లించాలని సంబంధిత అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కురిమల రామ, యాకన్న, ప్రమీల, నరసమ్మ, సావిత్ర, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి...

### ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్ ఆధ్వర్యంలోబీఆర్ఎస్ లో భారీ చేరికలు

*తొర్రూరు,జనవరి21 ప్రభాతవార్త*



మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గుణపాఠంచెప్పాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో తొర్రూరు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్,2వ వార్డు చెందిన సంతోష్, వివిధ పార్టీల నుండి సుమారు 400 మందికి పైగా టిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరారు. చేరిన వారికి దయాకర్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దొంగ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు.తాను తొర్రూరును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ ఏర్పాటు చేశారని,100 పడకల ఆసుపత్రి మంజూరు చేస్తే దానిని మడిపల్లి శివారులో తీసుకెళ్లారని, కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్ లకు తాను నిధులు మంజూరు చేయిం చానని అన్నారు. 100 కోట్ల తో సిసి రోడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తొర్రూరులో 300 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తే మధ్యలో ఆపేశారని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో టిఆర్ఎస్ కు మెజార్టీ ఓట్లు వచ్చా యన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ పై గులాబీ జెండా ఎగరవేయాలి అన్నారు. 16 వార్డులను గెలిపించి కాంగ్రెస్కు బుద్ధి చెప్పాల న్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు,పెద్దవంగర మండల అధ్యక్షులు పసు మర్తి సీతారాములు, ఈదురు అయిలయ్య, మాజీ జెడ్పిటిసి, ఎంపీపీలు మంగళపల్లి శ్రీనివాస్, తూర్పాటి చిన్న అంజయ్య, పట్టణ అధ్యక్షుడు బిందు శ్రీనివాస్,నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సోమ నరసింహరెడ్డి, చామకూరి ఐలయ్య, నల్ల మాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, ప్రదీప్ రెడ్డి,జై సింగ్, కుమారస్వామి,తూర్పాటి రవి, పేర్ల జంపన్న, రాజు,పూలమ్మ పాల్గొన్నారు.

## ఇండియా ఎనర్జీ వీక్ సదస్సుకు పూసాల శ్రీమాన్ ఎంపిక..

*తొర్రూరు జనవరి 21 ప్రభాతవా*



అంతర్జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకంగా జనవరి 27 నుండి 30 వరకు భారత ప్రభుత్వం పెట్రోలియం మరియు సహజ వాయు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గోవాలో నిర్వహిస్తున్న ఇండియా ఎనర్జీ వీక్-2026 సదస్సుకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి తొర్రూరు పట్టణానికి చెందిన పూసాల శ్రీమాన్ ఎంపిక అయ్యారు.స్వరాజ్ ఫౌండేషన్ కు చైర్మన్ గా వ్యవహరిస్తున్న ఆయనకు ఎన్జీవో సేవల విభాగంలో ప్రతినిధిగా ఎంపికయ్యారు. ఓఎన్ జీసి అడ్వాన్స్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్ క్యాంపస్ గోవాలో నిర్వహించబడే ఈ అంతర్జాతీయ స్థాయి సదస్సుకు, "హైడ్రోజెన్ ఇందనంభవిష్యత్ అవసరాలు" అనే అంశంపై ఆయన సమర్పించిన పరిశోధనాపత్రంతో ఈ అవకాశం లభించింది.హైడ్రోజన్ శక్తి వినియోగం, పర్యావరణ పరిరక్షణ, శుభ్రమైన ఇంధన వనరుల అవసరం, భవిష్యత్ తరాలకు సుస్థిర అభివృద్ధి వంటి అంశాలను ఈ పరిశోధనా పత్రం ప్రస్తావించారు. ఈ ప్రపంచ స్థాయి శక్తివనరుల సదస్సులో 124 దేశాల ప్రతినిధులు, నాయకులు, పారిశ్రామీకవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విధానపరమైన అధికారులు వృత్తిపరంగా హాజరుకానున్నారు.ఈ సందర్భంగా పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రసాయనశాస్త్ర కాంట్రాక్టు అధ్యాపకునిగా పనిచేసిన అనుభవం అలాగే విద్యా, సామాజిక మరియు పర్యావరణ రంగాల్లో తన సేవలను గుర్తించి ఈ అంతర్జాతీయ సదస్సు ఎంపికకు సహకరించిన భారత పెట్రోలియం మరియు సహజ వాయు మంత్రిత్వశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి, కేంద్ర బొగ్గగనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## దుమ్ము రేపుతున్న జాతీయ రహదారి

### బిటి వేయకుండా వదిలేసిన వైనం

*గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త*

అద్దంలా మెరిసి పోతూ ఉండాల్సిన జాతీయ రహదారిపై దుమ్ము రేగిపోతున్నది. నెలల తరబడిగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా పట్టించుకోని పరిస్థితి నెలకొని ఉంది. మహా కుంభమేళాగా చెప్పుకునే మేడారం మహాజాతరకు వెళ్లే ప్రధాన రహదారుల్లో మహబూబాబాద్–మల్లంపల్లి జాతీయ రహదారి కూడా ఒకటి. జాతర పూర్తయే వరకు సుమారుగా నెల



రోజుల పాటు ఈ రహదారిపై వాహనాల రద్దీ విపరీతంగా కొనసాగుతూనే ఉంటుంది. ఇదే జాతీయ రహదారిపై మండలంలోని బొద్దుగొండ సమీపంలో కొంత మేర బిటి వేయకుండా ఉన్న రహదారి కంకర రోడ్డుకే పరిమితమై ఉంది. రోడ్డు నిర్మాణం జరిగినపుడు కొన్ని సాంకేతిక కారణాలు చూపుతూ అక్కడ ఐదేళ్ల క్రితమే బిటి వేయకుండా వదిలేసారు. దీంతో వాహనాల రద్దీ కారణంగా రోడ్డు గుంతలమయంగా మారి ఎన్నో వాహనాలు ప్రమాదాలకు గురయ్యాయి. ఈ దుస్థితిపై పత్రికలు ఎండగట్టడం, రాజకీయ నాయకులు ఆరోపణలు గుప్పించడంతో ఇటీవల ఆ భాగంగా కాంక్రిట్ చేసారు. ఆ తర్వాత బిటి వేయాల్సి ఉండగా అలాగే వదిలేయడంతో మళ్లీ క్రమంగా కంకర రోడ్డు కూడా గుంతలుగా మారుతున్నది. మేడారం జాతర ధృష్ట్యా కూడా ఈ రోడ్డు పరిస్థితిని పట్టించుకోకుండా వదిలేస్తున్న తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాహనాలు ఆ రోడ్డు దాటుతున్న సమయంలో విపరీతంగా దుమ్ము రేగుతూ కొద్ది సేపు ఏమీ కనిపించకుండా ఉంటున్నది. ఇప్పటికైనా ఎన్‌హెచ్ అధికారులు మేడారం మహాజాతరను ధృష్టిలో ఉంచుకొని వెంటనే కంకర రోడ్డుపై బిటి వేసి వాహనదారుల అసౌకర్యాన్ని తొలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

## హుండీలో నాగుపాము ప్రత్యక్షం

### దేవతే వచ్చిందంటూ తన్మయం

### తిరిగి అడవిలోకి సాగనంపిన పూజారులు

### వట్టెవాగు జాతరలో సంఘటన

*గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త*

జాతరలో ఏర్పాటు చేసేందుకు గద్దెలకు తరలిస్తున్న హుండీలో నాగుపాము ప్రత్యక్షమైన సంఘటన మండలంలోని వట్టెవాగు జాతర ప్రాంగణంలో బుధవారం చోటు చేసుకుంది. ఈనెల 28 నుండి మహాజాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం మండమెలుగుడు పండగ నిర్వహిస్తున్న సందర్భంగా పూజారులు తల్లుల గద్దెల వద్ద హుండీలు అమర్చేందుకు ప్రయత్నిస్తున్నారు. జాతర ప్రధాన పూజారి దారం సిద్దు ఒక హుండీని పరిశీలిస్తుండగా అందులో నాగుపాము (త్రాచు పాము) కనిపించింది. వెంటనే అప్రమత్తమైన నిర్వాహకులు, పూజారులు నాగదేవతే జాతరకు తరలివచ్చిందంటూ తన్మయత్వంతో ఆనందపడ్డారు. వనదేవతలకు అన్ని పూజలు నిర్వహించిన తర్వాత హుండీ తెరవడంతో నాగు పాము ఒక్కసారిగా బయటకొచ్చి గద్దెల వైపు వెళ్లింది. అక్కడున్న కొందరు వడ్డెలు ఈ దృశ్యం చూసి పూనకాలతో ఊగిపోయారు. నాగులమ్మతల్లి అంటూ చేతులెత్తి మొక్కారు. వారి కేకలు, డోలు వాయిద్యాల శబ్దంతో బెదిరిపోయిన నాగుపాము గద్దెల ఎదురుగా కలిపి ఉంచిన ఒడి బియ్యాన్ని తాకి బయటకు వెళ్లే ప్రయత్నం చేసింది. ఇదే అదనుగా పూజారులు, వడ్డెలు పామును తిరిగి అడవిలోకి సాగనంపారు. ఈ సంఘటన గద్దెల వద్ద కొద్దిసేపు హడావిడికి కారణమైంది.



## తీగలవేణి హైస్కూల్‌లో సిఎం కప్ క్రీడలు

*గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త*

మండలంలోని తీగలవేణి ఉన్నత పాఠశాలలో బుధవారం సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించారు. పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన ఈ



క్రీడలను సర్పంచ్ దారావత్ రాజు ప్రారంభించారు. తీగలవేణి క్లస్టర్‌లోని తాళ్లపాటితండా, లక్ష్మీపురం, తీగలవేణి గ్రామాల విద్యార్థులు, యువకులు ఈ సిఎం కప్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని, ఈ క్లస్టర్ నుండి కనీసం పది మంది క్రీడాకారులైనా రాష్ట్రస్థాయికి ఎంపిక కావాలని సర్పంచ్ కోరారు. విద్యార్థులతో పలు రకాల క్రీడలను ఆడించారు. కార్యక్రమంలో హైస్కూల్ ఇంచార్జి హెచ్‌ఎం ధర్మానాయక్, పిఎస్ హెచ్‌ఎం నమ్మాళ్వార్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కూరగాయల సాగును పరిశీలించిన జిల్లా అధికారి

*గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త*

మండలంలోని పలు గ్రామాల్లో సాగు చేస్తున్న కూరగాయల పంటలను జిల్లా ఉద్యానవన అధికారి జినుగు మరియన్న బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పంటలను సాగు చేస్తున్న తీరును పరిశీలించి రైతులకు పలు సూచనలు చేసారు. రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న



కూరగాయలను పండించే ప్రయత్నం చేయాలన్నారు. సాగులో నూతన వ్యవసాయ పద్దతులు పాటించాలన్నారు. జిల్లాలో 5వేల పైచిలుకు ఎకరాల్లో రైతులు కూరగాయలు సాగు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నుండి పలు రాయితీలు ఇవ్వడం జరుగుతున్నదని, అంతర పంటల సాగుకు ఎకరానికి రూ.2100, కూరగాయల నారు మొక్కల సరఫరాకు ఎకరానికి రూ.10 వేలు చొప్పున ఇచ్చే రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆకు కూరలు, కూరగాయలతో పాటు పండ్ల తోటలను కూడా సాగు చేసి మంది ఆదాయం పొందాలన్నారు. ప్రతి రైతు పండ్ల తోటల్లో అంతరపంటలుగా ఆయిల్‌పాం సాగుకు ముందుకు రావాలని, డాబాల పైన, ఇళ్ల ముంగిళ్లలో కూరగాయల సాగుకు మేలైన యాజమాన్య పద్దతులు పాటించాలని కోరారు. సిఫారసు చేసిన ఎరువులు వాడుతూ పందిర్లపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ పద్దతిలో టమాటా సాగు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ అధికారులు శాంతిప్రియ, ప్రియదర్శిని పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ లో చేరిక

*కేసముద్రం, జనవరి 21, ప్రభాతవా*

మండలానికి చెందిన బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్ తో పాటు పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ



మేరకు బుధవారం కేసముద్రంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సమక్షంలో వారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన శంకర్ నాయక్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ నే అధికారంలోకి వస్తుందని, నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, ప్రజలందరికీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు నజీర్ అహ్మద్, కమటం శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, హరీష్ నాయక్, వీరు నాయక్, రావుల వినయ్ రెడ్డి, నరసింగం వెంకటేశ్వర్లు, రేణిగుంట్ల సుధాకర్, బద్రు, రమేష్ సుమన్ పద్మ పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిళ్ళ వితరణ

*కేసముద్రం, జనవరి 21, ప్రభాతవా*

మ్తండలంలోని కాట్రపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల అవసరాల కోసం మిడ్ వెస్ట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సుమారు రూ.3 లక్షల విలువైన 32 సైకిళ్లు, 20 డ్యూయల్ డెస్క్ బెంచీలు విరాళంగా అందజేశారు. సర్పంచ్ ఎదురబోయిన సూరయ్య మాట్లాడుతూ విద్యార్థులకు సైకిళ్ళు, బెంచీలు అందజేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మిడ్ వెస్ట్ జీఎం మూల వినయేందర్ రెడ్డి, అకౌంట్స్ మేనేజర్ గౌండ్ల మల్లయ్య, హెచ్‌ఆర్ రామకృష్ణ, విజయపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## గబ్బిలాలమడుగులో మండ మెలుగుడు

*గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త*

మండలంలోని ఏపూరు శివారు పాకాలవాగు ఒడ్డున ఉన్న గబ్బిలాలమడుగు సమ్మక్క, సారాలమ్మ జాతరలో బుధవారం మండమెలుగుడు పండుగను నిర్వహించారు. ఆదివాసీ సాంప్రదాయ పద్దతిలో వనదేవతల గద్దెల వద్ద పూజలు నిర్వహించారు. ఈనెల 28 నుండి నాలుగు రోజుల పాటు గబ్బిలాల మడుగు వద్ద జాతర నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జాతర కమిటీ అధ్యక్షుడు అర్రెం వీరస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆదివాసీ పూజారులతో పాటు వడ్డెలు పాల్గొన్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. ఈ సందర్భంగా బుధవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ..డా. బి.ఆర్. అంబేద్కర్ క్రీడా మైదానంలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు మైదానం పూర్తిగా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆహ్వానితులు సౌకర్యవంతంగా కూర్చునేందుకు షామియానాలు, కుర్చీలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించే విధంగా సింగరేణి, విద్యా, డీఆర్‌డీఓ, గృహ నిర్మాణ, సంక్షేమ, వ్యవసాయ, ఉద్యాన, వైద్య శాఖల అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని విద్యా శాఖ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించే ప్రసంగ పాఠాన్ని సిద్ధం చేయాలని డీపీఆర్‌ఓను కలెక్టర్ ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ మళ్లీ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు పడాల అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఏఎస్పీ నరేష్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మండ మెలుగుడు వేడుక

**వట్టెవాగు సమ్మక్క జాతరలో సందడి**

**వనదేవతలకు ఒడి బియ్యం**

**జాతీయ రహదారిపై పొలి బంధనం**

గూడూరు, జనవరి 21, ప్రభాతవార్త



మండలంలోని వట్టెవాగు సమ్మక్క సారాలమ్మ జాతర ప్రాంగణంలో బుధవారం గుడి మెలుగుడు వేడుకను వైభవంగా నిర్వహించారు. ఈనెల 28 నుండి నాలుగు రోజుల పాటు వనదేవతల మహాజాతర జరగనున్న క్రమంలో ముందస్తు వేడుకల్లో ఒకటైన మండమెలుగుడు ఉత్సవాన్ని జాతర పూజారులు, వడ్డెలు



ఘనంగా నిర్వహించారు. జాతర నిర్వహణకు సంబంధించి నెల రోజుల ముందు నుండే ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లకు శ్రీకారం చుట్టగా ఈనెల 14న గుడిమెలుగుడు పండుగ నిర్వహించి బుధవారం మండ మెలుగుడు వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా అడవి నుండి సేకరించి తెచ్చిపెట్టిన వనం (వట్టెగడ్డి)కు సాంప్రదాయ రీతిలో పూజలు చేసి జాతర ప్రాంగణానికి తరలించి గద్దెలపై అలంకరించారు. దేవతలకు నూతన వస్త్రాలు సమర్పించారు. మహిళా వడ్డెలు ఈ సందర్భంగా ఒడి బియ్యం కలిపి పసుపు కుంకుమలతో తల్లులకు సమర్పించారు. పాలు, కల్లు, దుంపలు నైవేద్యాలుగా సమర్పించి మొక్కుకున్నారు. అనంతరం మామిడి ఆకులు, వనం, అడవిపూలతో తయారు చేసిన తోరణాలను గుడి చుట్టు అలంకరించారు. వడ్డెల పూనకాలు, డోలు చప్పుళ్ల మధ్య గద్దెల ప్రాంగణంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఒకవైపు ఈ వేడుక జరుగుతుండగానే మరోవైపు తల్లుల దర్శనం కొరకు తరలివచ్చిన భక్తులు టెంకాయలు కొట్టి, బంగారం సమర్పించుకున్నారు. దీంతో సమ్మక్క, సారాలమ్మ దేవతల గద్దెల వద్ద సందడి నెలకొంది. ఈ తంతు తర్వాత గద్దెల ప్రాంగణానికి సమీపంలోని జాతీయ రహదారిపైకి ఊరేగింపుగా వెళ్లిన వడ్డెలు, పూజారులు రోడ్డుపై అటు మహబూబాబాద్ వైపు, ఇటు గూడూరు వైపు తోరణాలు కట్టి పొలి బంధనం చేసారు. జాతర పూర్తయే వరకు ఏ శక్తులు ఆశించవనే విశ్వాసంతో జాతర నిర్వాహకులు ఈ పొలిబంధనం చేయడం ఆనవాయితిగా వస్తున్నది. ఈ పొలిబంధనం వేడుకతో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. మండల మెలుగుడు వేడుక జాతర కమిటీ అధ్యక్షుడు కారం లక్ష్మయ్య, పూజారుల సంఘం అధ్యక్షుడు దారం సిద్దులఆధ్వర్యంలో నిర్వహించగా ఆయా కమిటీల ప్రతినిధులతో పాటు వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన పురుష, మహిళా వడ్డెలు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 21 ప్రభాతవార్త :



పద్మశాలి కులదైవం మార్కండేయ జయంతి సందర్భంగా మార్కండేయ జన్మదిన వేడుకలు తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం, తెలంగాణ పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బిసినేత హాస్టల్ హంటర్ రోడ్ హన్మకొండలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగులసంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు కోడం రవిప్రకాష్ తెలంగాణ పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు బిట్ల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గుండు కామేశ్వర్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం తెలంగాణ పద్మశాలి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండబత్తుల రాజమోళి, దేవులపల్లి సాయిరాజ్, బూర తిరుపతయ్య, గుర్రపు సుధాకర్ రావు, చిమ్మని రాజన్ బాబు, గజ్జెల్లి రవీందర్, గుండా నర్సింహమూర్తి, ఆముదల భాస్కర్, వడ్నాల నగేష్, వంగరి కోటేశ్వర్ రావు, స్వర్గం చంద్రశేఖర్, రామ నరేందర్, వి.పూర్ణచందర్ రావు, ఆర్. బాలరాజు, మ్యాన వాణిశ్రీ, పెద్దురి పెద్దన్న, పెంట భిక్షపతి, గడ్డం రాజ్‌కుమార్, రామ దీపక్, శ్రీ కందగట్ల ప్రసాద్, గోసికొండ సుధాకర్ తోపాటు పలువురు పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

**-రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:



త్వరలో జరుగబోయే పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం ఆయా జిల్లాల కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్‌ల పరిశీలన, పోలింగ్ నిర్వహణ ప్రణాళిక బద్ధంగా సిద్ధం చేసుకోవాలన్నారు. ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన డ్రోన్ కెమెరాలను వినియోగించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులకు మున్సిపల్ ఎన్నికల నిర్వహణ సంసిద్ధతపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో పురుషోత్తం, ఆర్డీవో కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, డిఈవో రాజేశ్వర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల సెమిస్టర్ ఫలితాలు విడుదల..!

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 21 ప్రభాతవార్త :

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ 3వ, 5వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం అధికారికంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ పరీక్షల నిర్వహణతోపాటు ఫలితాల వెల్లడి ప్రక్రియను ఆర్ట్స్ కళాశాల ముందుండి వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈపరీక్ష ఫలితాలలో 3వ సెమిస్టర్‌కు సంబంధించి 448 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా ఉత్తీర్ణత శాతం 49గా నమోదైంది. అదే విధంగా 5వ సెమిస్టర్‌లో 448మంది విద్యార్థులు 68ఉత్తీర్ణత శాతంతో ఉత్తీర్ణులయ్యారని అధికారులు వెల్లడించారు. మొత్తం 3వ 5వ సెమిస్టర్‌లను కలిపి 896మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా 57.73ఉత్తీర్ణత శాతం నమోదైనట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడుతూ విద్యార్థుల అకడమిక్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మూల్యాంకన విధానాన్ని పూర్తిగా పారదర్శకంగా అమలు చేస్తున్నామని తెలిపారు. పరీక్షల నిర్వహణలో సమయపాలనతో పాటు నాణ్యతను కాపాడుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ రాజేందర్, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీలత, కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి సుధీర్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 21 ప్రభాతవార్త :

ఉస్మానియా విశ్వవిద్యాలయం టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రొఫెసర్ మనోహర్‌పై విశ్వవిద్యాలయ అధికారులు విధించిన సస్పెన్షన్‌ని వెంటనే ఎత్తివేయాలని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు ముఖ్యమంత్రి కి లేఖ ద్వారా డిమాండ్ చేశారు. కెరీర్ అడ్వాన్స్ మెంట్ స్కీంలో విశ్వవిద్యాలయంలో పనిచేసే టీచర్లకు అన్యాయం జరిగిందని, ప్రజాస్వామ్యయుతంగా హక్కుగా నిరసన తెలియజేసినందుకు విశ్వవిద్యాలయ అధికారులు బలహీన వర్గాలకు చెందిన టీచర్స్ అసోసియేషన్ నాయకుడు ప్రొఫెసర్ మనోహర్ పైన సస్పెన్షన్ వేటు వేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సస్పెన్షన్ తర్వాత ప్రొఫెసర్ మనోహర్ ని విశ్వవిద్యాలయంలోకి అడుగుపెట్టనీయకపోవటం వ్యక్తి స్వేచ్ఛను హరించడమే అన్నారు. విశ్వవిద్యాలయంలో సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వా అనుమతి కావాలని చెప్పే విశ్వవిద్యాలయ అధికారులు సస్పెన్షన్ విషయంలో ప్రభుత్వ అనుమతి తీసుకున్నారా! అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రొఫెసర్ మనోహర్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## ప్రతి ఒక్కరు రోడ్డ నియమాలు పాటించాలి -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




**నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త**

ప్రతి వాహనదారుడు రోడ్డు నియమాలు పాటించి ప్రమాదాల నివారణ కోసం కృషి చేయాలని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుదవారం పట్టణంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రోడ్లపై ఇష్టా రీతిన వాహనాలు నడుపకూడదని రవాణా శాఖ నిబంధనలను అనుసరించి ప్రతి ఒక్కరు ప్రయాణాలు కొనసాగించాలని అన్నారు. గమ్యాన్ని చేరుకోవడం కోసం ఆతృత పడకుండా నిదానంగా ప్రయాణాలు కొనసాగించాలన్నారు. వాహనాలకు సంబంధించి ఫిట్నెస్‌తో పాటు ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ప్రమాదాల నివారణకు అందరు బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ రవీందర్‌రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్‌లు అరుణ్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పశు సంపదను పెంపొందించుకోవాలి



**దుగ్గొండి, జనవరి 21, ప్రభాతవార్త**

రైతులు పశు సంపదను పెంపొందించుకోవాలని పశువైద్యాధికారి శారద స్థానిక సర్పంచ్ అల్లాటి ప్రభు అన్నారు. మండలంలోని చాపలబండ గ్రామంలో బుదవారం జిల్లా పశుగణ అభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాదుల చికిత్స శిబిరంను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువులకు వ్యాదులు రాకుండా కాపాడుకోవాలన్నారు. దూడలకు ప్రతి నెలకు ఒకసారి నట్టల మందు ఆరు నెలల వయసు వచ్చే వరకు క్రమం తప్పకుండా తాగించాలన్నారు. ప్రతి రైతు తప్పకుండా పది గుంట భూమిలో పచ్చగడ్డిని పెంచుకోవాలన్నారు. ఉపాధి హామి పథకంలో రైతులు పశువుల పాక నిర్మాణం వేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో 89 పశువులు రాగా 21 ఎదకి రాని 35 దూడలకు నట్టల నివారణ మందులు ఆరు గర్భ కోశ వ్యాదులు, 13 చూడి నిర్ధారణ, 19 పశువులకు సాదారణ చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ శిభిరంలో డా. బాలాజీ, ఉపసర్పంచ్ శిరీష పోతరాజు, సూపర్‌వైజర్ ఎండి. జహంగీర్, బీఎల్‌వో ఎండి.యాకుబ్‌పాషా, గోపాలమిత్రలు ఎండి. అక్బర్, మధూకర్, చెట్టుపల్లి ప్రసాద్, లక్ష్మినారాయణ, ప్రసాద్, రాజ్‌కుమార్, కుమార్, రైతులు పాల్గొన్నారు.

## సువర్ణలక్ష్మి పండుగలో పాల్గొన్న రంజిత్ రెడ్డి

**నెక్కొండ, జనవరి 21, ప్రభాతవార్త**



మండలంలోని అప్పలరావుపేట గ్రామంలో ఎస్సీల కులదైవం సువర్ణలక్ష్మి పండుగ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొని, కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన పీసీసీ మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంప్రదాయాలు, సంస్కృతి మన సమాజానికి బలమైన పునాదులని, ఎస్సీ వర్గాల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని సువర్ణలక్ష్మిదేవి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, లావుడ్యా తిరుమల్, చౌహాన్, అప్పలరావుపేట సర్పంచ్ ఉడుగుల అశోక్, సాయిరెడ్డిపల్లి సర్పంచ్ బండారుపల్లి వినయ్ కుమారి, శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ మాలి బిక్షం, మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఎంసిపిఐయు పార్టీని బలోపేతం చేయాలి




**దుగ్గొండి, జనవరి 21, ప్రభాతవార్త**

గ్రామ గ్రామాన ఎంసిపిఐ పార్టీని బలోపేతం చేసేవిధంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పాటుపడాలని ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల బలోపేతానికై గిర్నిబావిలో రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలను, పార్టీ నిర్మాణాన్ని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయడానికి ఎంసిపిఐయు రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు మూడు రోజులు జిఆర్‌బి కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సమాజంలో మారుతున్న జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్ర పరిణామాల నేపథ్యంలో పార్టీ నాయకుల, కార్యకర్తల స్థాయిని పెంపొందించేందుకు భవిష్యత్ ప్రజా ఉద్యమాల నిర్మాణానికై తోడ్పడేందుకు పూనుకుందన్నారు. ఈ నెల 22, 23, 24వ తేదిల్లో శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగుతులకు పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి మద్దికాయల అశోక్ వస్తున్నారన్నారు. వివిధ జిల్లాల నుంచి హాజరయ్యే పార్టీ నాయకులు సకాలంలో హాజరుకావాలన్నారు. అనంతరం కరపత్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సింగతి మల్లిఖార్జున్, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోనె కుమారస్వామి, కన్నం వెంకన్న, నాగెల్లి కొమురయ్య, గీసపాక కొమురయ్య, కుసుంబ బాబురావు, మహ్మద్ రాజాహసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారంతోనే బాలబాలికల ఎదుగుద ల



**నల్లబెల్లి, జనవరి 21, ప్రభాతవార్త**

పౌష్టిక ఆహారంతోనే బాలబాలికల ఎదుగుదల సాగుతుందని నందిగామ సర్పంచ్ భూక్య భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నందిగామ గ్రామ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పిల్లలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ మాట్లాడుతూ బాలబాలికలు బాల్యం నుండే పౌష్టిక ఆహారాన్ని భుజించినట్లయితే సంపూర్ణ ఆరోగ్యం పొందగలుగుతారన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు బాలామృతం గుడ్లు, పాలు తదితర పోషకాహారాన్ని పంపిణీ చేశారు. పౌష్టికాహారం నాణ్యత పై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఆహారంలో సమతుల్యత పైవిద్యం తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు జంగిలి మమత మాట్లాడుతూ.. చిన్నారులు రెండేళ్ల వయసు వరకు తల్లిపాలు తప్పనిసరిగా తీసుకునే విధంగా చూడాలని తల్లులకు సూచించారు. శుభ్రమైన ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వద్దిరాజు. రాజు స్థానిక అంగన్వాడీ టీచర్ సుజాత ఆయా కలమ్మ గర్భిణీ స్త్రీలు చిన్నారులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## రాయ్ ఫిట్నెస్ స్టూడియో ప్రారంభం

**నర్సంపేట, ప్రభాతవార్త**



పట్టణంలోని ద్వారకపేట రోడ్డులో నూతనంగా దారావత్ రాజు ఏర్పాటు చేసుకున్న రాయ్ ఫిట్నెస్ స్టూడియో ( జిమ్)ను ముఖ్య అతిథులుగా నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## లెనినిజం సమాజం ఉన్నంతకాలం అజయంగా ఉంటుంది



**నల్లబెల్లి, జనవరి 21, ప్రభాతవార్త**

లెని నిజం మానవ సమాజం ఉన్నంతకాలం అజయంగా ఉంటుందని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి చింతకింది కుమారస్వామి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో కమ్యూనిస్టు విప్లవ యోధుడు లెనిన్ 102 వ వర్ధంతి సందర్భంగా ఆ మహానుభావుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ పెట్టుబడిదారి సమాజానికి ప్రత్యామ్నాయంగా మార్క్సిజం సిద్ధాంతాన్ని అనుభవించి అక్టోబర్ 17వ విప్లవం ద్వారా రాచరిక జార్ చక్రవర్తి పాలనను కూలదోసి కార్మిక కర్షక రాజ్యాన్ని నిర్మించిన విప్లవ ప్రధాత లెనిన్ అని గుర్తు చేశారు. ఆయన మరణించి 102 సంవత్సరాలు అయినప్పటికీ ప్రపంచవ్యాప్తంగా అలీన దేశాల్లో సంక్షేమ రాజ్యాలు అవతరించడానికి లెని నిజమే ప్రధాన కారణం అన్నారు. ఆయన స్థాపించిన సోషలిస్టు సోవియాట్ యూనియన్ ఉండడం వల్లనే సామ్రాజ్యవాదం వెర్రి తలలు వేయకుండా ప్రపంచాన్ని కాపాడి రెండవ ప్రపంచ యుద్ధంలో విజయం సాధించడానికి కారణమైందన్నారు నేటి యువత ఆ మహానుభావుడు ఆశయ సాధన కోసం పోరాట ప్రతిమను అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పరికిరత్నం మణికొండ ప్రసాద్ కనకము రవిచందర్ మహమ్మద్ అహ్మద్ హుస్సేన్. కోల లింగయ్య కొండయ్య అశోక్ గుండబోయిన ఐలయ్య లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోటీలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**నల్లబెల్లి, జనవరి 21, ప్రభాతవార్త**

తెలంగాణ సోషల్ స్టడీస్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ పరీక్షల్లో నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత పేర్కొన్నారు. బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు గిన్నారపు బుచ్చన్న. అన్న మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ పోటీ పరీక్షల్లో మొదటి ఐదుగురు విద్యార్థులు పరచగా యశ్వంత్.భార్గవ్. గౌతం.ఆదిత్య. చరిత.తిరుపతి. నువ్వు విజయం సాధించగా జిల్లా స్థాయి పోటీకి ఎంపికైనట్లు వారు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పద్మజ. హేము. కృష్ణమూర్తి సోమేశ్వర శర్మ జ్యోతి తదితరులతోపాటు సాంఘికశాస్త్రఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గొట్లకొండ గ్రామంలో పశువైద్య శిబిరం

**నెక్కొండ, జనవరి 21, ప్రభాతవార్త**



మండలంలోని గొట్లకొండ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ శిబిరంను గ్రామ సర్పంచ్ భూక్య జనార్ధన్, ఉపసర్పంచ్ బానోత్ నవీన్ ప్రారంభించి పశువైద్య శిబిరం ను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ఇట్టి శిబిరం కు హాజరు అయిన నెక్కొండ మండల పశువైద్య అధికారి డాక్టర్ మమత మాట్లాడుతూ కేవలం ఆడదు డలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సేమెన్ అందుబాటులో ఉన్నదని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ మమత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ శిబిరంలో 84 పశువులు రాగా 26 ఎదుకు రానిపశువులకు 26 దూడలకు నట్టల నివారణ మందులు, క్యాల్షియం లవణ మిశ్రమం అందించారు. 8 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు 18 పశువులకు సాధారణ చికిత్సలు చేశారు. శిబిరంలో ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ రీ రఘువీర్ , పశుమిత్రులు బానోత్ సునీత, బి చిన్ని, కె శారదా, గోపాలమిత్ర పి వెంకటేశ్వర్లు, గ్రామ గ్రామ వార్డ్ నెంబర్లు పాడి రైతులు పాల్గొన్నారు.

# భూపాలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## మున్సిపాలిటీ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో ఎమ్మెల్యే జీఎస్సార్

## చెల్పూరులో మార్కండేయ మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**భూపాలపల్లి, జనవరి 21, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ లోని వివిధ వార్డుల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ ముఖ్య నాయకులతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా దత్తాత్రేయ కాలనీ లో రూ.100 లక్షలతో శివనగర్ నుండి మహబూబ్ పల్లి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో రూ.100 లక్షలతో సీసీ రోడ్డు, 5 ఇంక్లైన్ కమాన్ దగ్గర రూ.50 లక్షలతో రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ భవన నిర్మాణ పనులు, రూ.50 లక్షలతో ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు, ఆర్టీసీ బస్ డిపో దగ్గర రూ.200 లక్షలతో సీసీ రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, ఫక్కీరు గడ్డలో రూ.50 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు



శంకుస్థాపన చేసి, మహిళలకి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. జంగేడు లో రూ.150 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, మహిళలకి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.!!

**గౌడ కులస్తుల ప్రభుత్వ ఉద్యోగుల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గౌడ కులస్తుల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులను అభినందిస్తూ, వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సేవలో గౌడ కులస్తుల ఉద్యోగులు సమర్థవంతంగా పని చేస్తూ, సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు. ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతాయుతంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. సమాజ ఐక్యత, సేవాభావం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు.!!

**సాయి శుభం మల్టీ కుసైన్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

భూపాలపల్లి పట్టణంలో మెయిన్ రోడ్డులో ఐసీఐసీఐ బ్యాంక్ దగ్గర నూతనంగా ఏర్పాటు చేసిన సాయి శుభం మల్టీ కుసైన్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ యాజమాన్యానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. యువత ఉపాధి అవకాశాలు పెంచేలా ఇలాంటి వ్యాపారాలు ప్రారంభం కావడం అభినందనీయమన్నారు. నాణ్యమైన ఆహారం, పరిశుభ్రమైన వాతావరణంతో భూపాలపల్లి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.!!

**చెల్పూరులో మార్కండేయ మహర్షి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే**

గణపురం మండలం చెల్పూరు గ్రామంలో నిర్వహించిన మార్కండేయ మహర్షి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి, జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మార్కండేయ మహర్షి త్యాగం, భక్తి, ధర్మబోధనలు నేటి తరానికి ఆదర్శమని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇలాంటి జయంతి వేడుకలు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కట్టా రామచంద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి పగడాల ఐలయ్య, ఉపాధ్యక్షులు గాదం పోచయ్య, ధన్సింగ్ నాయక్, ఠాకూర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గడిపే చక్రపాణికి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ మద్దతు

## కాంగ్రెస్ నుండి పోటీకి సన్నాహాలు

**భూపాలపల్లి, జనవరి 21, ప్రభాతవార్త**



మున్సిపల్ ఎన్నికలలో భూపాలపల్లి పురపాలక సంఘం నుండి కాంగ్రెస్ పార్టీ సహకారంతో కౌన్సిలర్ అభ్యర్థిగా గడిపే చక్రపాణి పోటీకి దింపడంతోపాటు పూర్తి మద్దతును ఇస్తున్నట్లు సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం వి రావు ప్రకటించారు. భూపాలపల్లి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవి రావు హాజరు కాగా భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ గడిపే చక్రపాణి అధ్యక్షత వహించినారు .ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవి రావు మాట్లాడుతూ రాబోయే మున్సిపాలిటీ ఎన్నికలలో భూపాలపల్లి ఎస్సీ అసోసియేషన్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు గడిపే చక్రపాణి కాంగ్రెస్ పార్టీ నుండి ఈ ఎన్నికలలో కౌన్సిలర్ గా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. గడిపే చక్రపాణి ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మన పైన ఉన్నదనీ. దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు కనీసం ఒక వారం రోజులు సెలవు పెట్టి వారి ఎన్నికల ప్రచార సభలో పాల్గొనాలని తీర్మానించారు. భూపాలపల్లి లో 1463 మంది దళిత కార్మికులు ఉన్నారనీ,వారి కుటుంబ సభ్యుల ను కలుపుకుంటే దాదాపు 4000 మంది కేవలం మన దళితుల ఓట్లే ఉంటాయి కాబట్టి చక్రపాణి గెలుపు నల్లేరు మీద నడకే అని అన్నారు. అదేవిధంగా చక్రపాణి ఎన్నికల ప్రచారానికి అసోసియేషన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు మరియు వివిధ ఏరియాల ఉన్నటువంటి ముఖ్య నాయకులు అందరూ హాజరవుతారు. కాబట్టి ప్రతి ఒక్కరు ప్రతి ఇంటింటికి తిరిగి గడప చక్రపాణి గెలిపించ వలసిందిగా కోరడమైనది . అదే విధంగా ఒకవేళ గడిపే చక్రపాణి కి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వని పక్షంలో ఇండిపెండెంట్ గా పోటీచేసిన మరియు ఏ ఇతర రాజకీయ పార్టీ నుండి పోటీ చేసిన అసోసియేషన్ పూర్తి మద్దతు తెలియజేస్తుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ యొక్క సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జనగాం రాజమల్లు బ్రాంచ్ నాయకులు ఓరం లక్ష్మణ్, కొచ్చర్ల రవికుమార్, ఎం ప్రవీణ్ కుమార్, కుమ్మరి శ్రీనివాస్, మాతంగి రమేష్, రాంబాబు, భద్రయ్య, చంద్రమోళి, దినేష్, రాజశేఖర్, ప్రవీణ్ కుమార్, రాజేంద్రకుమార్, చిరంజీవి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# గౌడ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**భూపాలపల్లి రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం గౌడ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 2026 నూతన క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకటేశ్వర్లు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, పిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్‌ను విడుదల చేశారు.ఎమ్మెల్యేకు పలు సమస్యలపై విజ్ఞప్తిఈ సందర్భంగా సంఘం నాయకులు గౌడ కులస్తుల సంక్షేమం కోసం జిల్లా కేంద్రంలో ఎదురవుతున్న పలు సమస్యలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు మౌఖికంగా వివరించారు.. గౌడ కుల కమ్యూనిటీ అవసరాల కోసం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని, అందుకు అవసరమైన భూమిని కేటాయించాలని కోరారు.కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.రేణుక ఎల్లమ్మ ఆలయ నిర్మాణం కోసం తగిన స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బుర్ర సునీత గౌడ్, వేముల సదానందం గౌడ్, బుర్ర రాజబాబు గౌడ్, చిర్రా రఘు గౌడ్, పెరుమాండ్ల కృష్ణమూర్తి గౌడ్, దాసరి చంద్రమోళి గౌడ్, బుర్ర కుమారస్వామి గౌడ్, అంబటి దేవేందర్ గౌడ్, బాలవేణి రాంబాబు గౌడ్, ముక్కెర హేమంత్ గౌడ్, తడకా మహేష్ గౌడ్, గుర్రం రాజు గౌడ్, ధనుంజయ గౌడ్, నాగరాజు గౌడ్, ప్రతి శ్రీకాంత్ గౌడ్, దూలం సురేష్ గౌడ్, తోట సురేష్ గౌడ్, గాజర్ల ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# అలరించిన బొమ్మల కొలువు

**భూపాలపల్లి, జనవరి 21, ప్రభాతవార్త**



భూపాలపల్లి లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షురాలు సునీతా రాజేశ్వర్ రెడ్డి అధ్యక్షతన బొమ్మల కొలువు కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్వి సూర్యనారాయణ సతీమణి మాలతి, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) వెంకటేశ్వర్లు సతీమణి విజయలక్ష్మి, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) తిరుమల రావు సతీమణి పద్మ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా నిర్వహించే బొమ్మల కొలువును మహిళలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందకరమని వారు తెలిపారు. ఈ బొమ్మల కొలువులో గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను ప్రతిబింబించేలా వివిధ రకాల బొమ్మలు, కళాకృతులు, దృశ్య రూపకల్పనలు అందంగా అమర్చారు. ముఖ్యంగా వ్యవసాయ జీవనం, గ్రామీణ మహిళల జీవన విధానం, సంప్రదాయ పండుగల దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమానికి లేడీస్ క్లబ్ సభ్యులు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై బొమ్మల కొలువును తిలకించారు.



ఈ కార్యక్రమానికి విచ్చేసిన వివిధ ఏరియా ల జనరల్ మేనేజర్ల సతీమణులు సంప్రదాయాల పరిరక్షణతో పాటు, కొత్త తరానికి మన సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు.

# కాళేశ్వర దేవస్థానం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్..

**మహాదేవపూర్, జనవరి 21, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన 2026 సంవత్సరపు క్యాలెండర్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ బుధవారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్, ఆలయ అర్చక స్వాములు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఆశీర్వచనాలు అందజేశారు.భక్తుల సౌకర్యార్థం, స్వామివారి పండుగలు, విశేష పర్వదినాలు, ఆలయ సేవల వివరాలతో ఈ 2026 క్యాలెండర్‌ను రూపొందించారు. క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం శైలజ రామయ్యర్ గారు మాట్లాడుతూ.. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు దేవాదాయ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కాళేశ్వరం క్షేత్ర అభివృద్ధి పనుల గురించి ఈవో మహేష్ ని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, దేవాదాయ శాఖ ప్రతినిధులు, ఆలయ పండితులు, అర్చకులు వెల్ది శరత్ చంద్ర శర్మ, బైకుంట పాండ, భక్తులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన సీఎం కప్ క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు

**కాటారంలో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు**

కాటారం, జనవరి 21, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా క్లస్టర్ స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా కాటారం మండల కేంద్రంలో నిర్వహించిన క్లస్టర్ స్థాయి సీఎం కప్ పోటీలు బుధవారం విజయవంతంగా ముగిశాయి. కాటారం ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంఈఓ శ్రీదేవిల పర్యవేక్షణలో ఈ పోటీలను ఘనంగా నిర్వహించారు. వివిధ క్రీడల్లో రాణించిన క్రీడాకారులు..ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ మరియు పీడి గుర్సింగ విజయలక్ష్మి మాట్లాడుతూ.. కాటారం క్లస్టర్ పరిధిలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు సీఎం కప్ ఒక అద్భుతమైన వేదిక అని ఆమె పేర్కొన్నారు. పాల్గొన్న ముఖ్య అతిథులు..ఈ కార్యక్రమంలో కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, ఉప సర్పంచ్ బానయ్య, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ఆర్.సి.ఓ హరి సింగ్, ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల ప్రిన్సిపాల్ అసనాడ మాధవి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బంగా వారు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడతాయని, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలని కోరారు. పర్యవేక్షణ మరియు సహకారం...ఈ క్రీడా వేడుకలో వార్డ్ మెంబర్లు రాజమల్లు, రాము, సీనియర్ నాయకులు, పీఈటీలు మహేందర్, శ్రీనివాస్, రమేష్, వీరన్న, కార్తీక్, వెంకటేష్‌లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. పంచాయతీరాజ్ సెక్రెటరీ షఫిర్ ఖాన్ ఏర్పాట్లను పర్యవేక్షి ంచగా, గ్రామస్తులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేశారు.

# కాటారంలో మార్కండేయ మహాముని జయంతి వేడుకలు

**పాల్గొన్న పద్మశాలి సంఘం నేతలు..**

కాటారం, జనవరి 21, ప్రభాతవార్త

ప్తద్మశాలి కుల వంశోద్ధారకుడు, శ్రీ మార్కండేయ మహాముని జయంతి వేడుకలను బుధవారం కాటారం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కాటారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహామునికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్కండేయ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడుతూ.. పద్మశాలి కులస్తులందరూ మార్కండేయ మహాముని చూపిన మార్గంలో నడవాలని, కుల ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు పులి అశోక్, దాసరి గట్టయ్య, వలస వెంకటేశ్వర్లు, పల్నాటి బలరాం, దానం రాజమోళి, దానం సమ్మయ్య, ఎలగం రవీందర్, దానం ముక్తేశ్వర్, బండారి రాధాకృష్ణ తో పాటు ఇతర కుల పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ జయంతి ఉత్సవాలను విజయవంతం చేశారు.



# వ్యాసరచన పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన సరస్వతి విద్యార్థి

రామడుగు: ప్రభాతవార్త,



రామడుగు మండలం వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థి ప్రజ్ఞావికాస్ కరీంనగర్ లో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాద్ సమీపంలోని ముచ్చింతల్ స్టాచ్యూ ఆఫ్ ఈక్వాలిటీలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో నిట్టు సంజన శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానాథ చార్యులు చేతులమీదుగా బహుమతిని అందుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజ్ఞా వికాస్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు పాల్గొన్నారు.

# గ్రామస్థాయి నుండి ప్రపంచస్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

మల్యాల /ప్రభాతవార్త



గ్రామస్థాయి నుండి క్రీడలలో పాల్గొని నైపుణ్యత సాధించి ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా రాణించాలని మల్యాల మేజర్ పంచాయతీ సర్పంచ్ బోట్ల జయ అన్నారు, బుధవారం మల్యాల మండల కేంద్రంలో సీఎం క్రీడా కప్ సెలక్షన్స్ ప్రారంభించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యతోపాటుగా విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు, గ్రామస్థాయి నుండి మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర, దేశస్థాయి వరకు క్రీడలలో ఆసక్తి పెంచుకొని అడ్డంకులు లేకుండా సాధించవచ్చునని అన్నారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ వినయ్, ఈవో శ్రీకాంత్, పాఠశాల ఇంచార్జి రామ్మోహన్ పిడి లు విశ్వప్రసాద్ , అంజయ్య , పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# లంబాడిపల్లి లో ఘనంగా మార్కండేయ జయంతి

మల్యాల/ ప్రభాతవార్త

మండలంలోని లంబాడి పెల్లి లోపద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీ మార్కండేయ మహర్షి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగాఉదయాన్నే స్వామి వారిని అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు, పద్మశాలి కులస్తులంతా శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, మండల పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ల పంపిణీ చేశారు, కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్, మండలంలోని పద్మశాలి పద్మశాలి సంఘం స్థానిక నాయకులు పాల్గొన్నారు,

# మదర్ తెరిసా జాతీయస్థాయి అవార్డుకు ఎంపికైన గంధం నరేష్

చొప్పదండి ప్రభాతవార్త,



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ గంధం నరేష్ మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించే జాతీయస్థాయి అవార్డుకు ఎంపికయ్యారు ఈ మేరకు మదర్ తెరిసా సేవ రత్న జాతీయస్థాయి అవార్డు 2026 కు ఆయనను ఎంపిక చేశారు గత 20 సంవత్సరాలుగా మిమిక్రీ ఆర్టిస్ట్ గా ఎంతో మందిని అనుకరిస్తూ చూపర్లను నవ్వుల పువ్వులను వెదజల్లుతున్న ధర్మారం మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన గంధం నరేష్ ఈ జాతీయస్థాయి అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు ఉమ్మడి జిల్లా నుండి హర్షం వ్యక్తం చేస్తున్నారు అమెరికా యూనివర్సిటీ గతంలో గంధం నరేష్ సామాజిక సేవలను మిమిక్రీ సేవలను అందించినందుకు ఆయనకు డాక్టర్ ఎటును ప్రధానం చేశారు ఈ నేపథ్యంలో డాక్టర్ గంధం నరేష్ బాబుకు మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మదర్ తెరిసా సేవ రత్న జాతీయ పురస్కారాన్ని అందజేయనున్నారు ఈ సందర్భంగా ఆయనను ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రముఖులు అభినందించి ఆశీర్వచనాలను అందజేశారు

# కల్వర్టు మరమ్మతు పనులనుప్రారంభించిన సర్పంచ్

మల్యాల/ ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జగ్గని ఓ ర్రె ప్రాంతంలో గల కల్వర్టు పై భారీ వర్షాలకు శిథిలావస్థకు చేరి రాకపోకలకు ప్రమాదకరంగా మారిన గుంత మరమ్మతు పనులను బుధవారం మల్యాల సర్పంచి బొట్ల జయ ,11వ వార్డు సభ్యులు శనిగరం తిరుపతి తో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,మూడు వార్డుల ప్రజలు రాకపోకలు సాగించే ఈ జంక్షన్ వద్ద ఏర్పడిన గుంతను యుద్ధ ప్రాతిపదికపై చేపట్టేందుకు గ్రామ పంచాయతీ మొదటి సమావేశంలో ఈ మేరకు యుద్ధ ప్రాతిపదికపై పంచాయతీ నిధులతో పనులు చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు, ఈఓ శ్రీకాంత్, ఏఈ ఇబ్రహీం, ఉపసర్పంచ్ వినయ్, వార్డు సభ్యులు గణేష్ , శ్రీనివాస్ ,కావేరి, రఘు నవీన్ , రేణుక, లహరి, రమణ ,అశ్విని ,మంజుల, లావణ్య పాల్గొన్నారు

# మల్యాల లో విశ్వరాథన్ మహారాజ్ రథయాత్ర

మల్యాల /ప్రభాతవార్త



బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్ రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథన్ మహారాజ్ చేపట్టిన మాభూమి లక్ష కిలోమీటర్ల రథయాత్ర బుధవారం మల్యాల కు చేరింది, ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం మల్యాల లో పలు ప్రాంతాలను సందర్శించి, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు, మురుగు కాలువల పరిస్థితి అధ్వానంగా ఉందని, పలుచోట్ల అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ ల వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదంలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, బీసీ, ఎస్సీ ,ఎస్టీ ప్రజలు ప్రాథమిక సౌకర్యాలకు నోచుకోక అన్యాయానికి గురవుతున్నారు, కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి దువ్వాక శివ అధ్యక్షులు మానాల కిషన్ ఉపేంద్ర పాల్గొన్నారు,

# పైడిమడుగు మండల పరిషత్ పాఠశాలకు డ్రమ్ముల విరాళం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలోని జిల్లాపరిషత్ ప్రాథమిక పాఠశాలకు 2004-05 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు రెండు డ్రమ్ములను విరాళంగా అందజేశారు. పాఠశాల అవసరాలను గుర్తించి ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బడుగు భూమేశ్వర్, ఉపసర్పంచ్ సుజాత శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్ల ప్రభాకర్ పూర్వ విద్యార్థులను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన



**ధర్మసాగర్ జనవరి 21 (ప్రభాతవార్త )**

:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. శ్రీధర్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ధర్మసాగర్ ఎస్సై దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, హెల్మెట్ వినియోగం, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై ఎస్సై వివరించారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చిట్టిబాబు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనాథ్, హమీద్ హుస్సేన్, పోలీస్ కానిస్టేబుల్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నూతన ఎంపిడిఓను మర్యాదపూర్వకంగా కలిసిన కార్యాలయ సిబ్బంది

**పరకాల జనవరి 21 (ప్రభాత వార్త)**

పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా రవిందర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రవీందర్ ని తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు నవీన్ కుమార్, కార్యాలయ సిబ్బంది కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పూలబొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎంపిడిఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకురాలు శైలశ్రీ, ఏఈ శ్రీలత, ఈసీ రజనీకాంత్, టైపిస్ట్ మసూద్ అలీ, జూనియర్ సహాయకులు ప్రియాంక, శ్రీలక్ష్మి ్ర, కార్యాలయ సహాయకులు వరుణ్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన ప్రశ్నిస్తే బెదిరింపులా?

**పరకాల జనవరి 21 (ప్రభాత వార్త)**



పరకాల జర్నలిస్ట్ లపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు అప్రజాస్వామికమని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కాళీ ప్రసాదరావు అన్నారు. జర్నలిస్ట్ లపై ఎమ్మెల్యే ఇటీవల అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించిన నేపథ్యంలో బుధవారం పరకాల ప్రెస్ క్లబ్ లో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ లను డాక్టర్ కాళీ ప్రసాదరావు కలిసి తన సంఘీభావం తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిగా ఉండే జర్నలిస్టులపై నోరు పారేసుకొని ఎమ్మెల్యే తన దిగజారుడు తనాన్ని నిరూపించుకున్నారని అన్నారు. పెద్దరికం అనేది వయసుతో రాదని, చేసే పనులతో వస్తుందన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ఆయన హితవు పలికారు. బెదిరింపులు, అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదని, జర్నలిస్ట్ లకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు ఎర్రం రామన్న, ఆర్ పి జయంత్ లాల్,పూర్ణ చారి, నిరంజన్, పాలకుర్తి తిరుపతి తదితరులు ఉన్నారు.

## అవకాశం ఇస్తే పట్టణ అభివృద్ధి చేసి చూపిస్తాం

**పరకాల జనవరి 21( ప్రభాత వార్త)**

భారతీయ జనతా పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో అవకాశం ఇస్తే పట్నాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పేర్కొన్నారు. బుధవారం పరకాల పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో పాత మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. పరకాల పట్టణ బీజేపీ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు పరకాలలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇప్పటికీ కాగితాలకే పరిమితమయ్యాయని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని 22 వార్డుల్లో గెలిపిస్తే పరకాల అభివృద్ధిని చేసి చూపెడతామని హామీ ఇచ్చారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని, రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపీలు ఉన్నారని, ఢిల్లీ స్థాయిలో పోరాడి అయినా పరకాల అభివృద్ధిని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కమిషన్లకు అతీతంగా పనిచేసే పార్టీ బీజేపీ మాత్రమేనని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందుపట్ల రాజేందర్ రెడ్డి, ఆర్పి జయంత్



లాల్ ,దేవునూరి మేఘనాథ్ ,కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణచారి, ఎర్ర రామన్న ,సంఘ పురుషోత్తం, దగ్గు విజేందర్ రావు ,కుక్కల విజయ్, బాసాని సోమరాజు, ఎరుకల దివాకర్ ,నాగెల్లి రంజిత్, రూరల్ అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ ,పాలకుర్తి తిరుపతి, సల్పల సురేష్, పైండ్ల రంజిత్, వెలిశెట్టి శారద ,వేముల సదారాణి ,దంచనాదులు సత్యనారాయణ, పావుశెట్టి శ్రీనివాస్, దుబాసి కృష్ణ ప్రసాద్, కక్కు రాజు, బూత్ అధ్యక్షులు ఆకుల శ్రీధర్, సాదా మధుకర్, కృపేందర్ రెడ్డి, మరాఠి నర్సింగ్, ముత్యాల దేవేందర్, దామ సతీష్, సంగా నరేష్, తడక విక్రం, బీరం రాజిరెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు , చంద్రమోహన్ ,పల్లె బోయిన భద్రయ్య, గునిగంటి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తాహిశీల్దార్

**ఆత్మకూరు ప్రభాతవార్త జనవరి 21:**



నూతన సంవత్సర వార్త క్యాలెండర్‌ను మండల తహిశీల్దార్ జగన్మోహన్ రెడ్డి కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ముఖ్యంగా ఈ వార్తా పత్రిక వాస్తవాలను ఆధారంగా చేసుకుని, ఎలాంటి భయాలు లేకుండా నిర్భయంగా వార్తలు ప్రచురిస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించిందన్నారు. ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య వారధిగా ఈ పత్రిక పనిచేస్తూ, సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లడంలో ముందుంటోందని ప్రశంసించారు. సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకుని నిబద్ధతతో పనిచేయడం వల్ల ఈ పత్రికకు విస్తృత పాఠకులను సొంతం చేస్తుందన్నారు. నిజాయితీ, బాధ్యతతో కూడిన జర్నలిజమే ప్రజాస్వామ్యానికి బలమని పేర్కొన్న ఆయన, ఇలాంటి వార్తా పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో వార్తాపత్రిక రిపోర్టర్ అర్షం మధు, జనం సాక్షి రిపోర్టర్ కోల రాజేందర్ గౌడ్, దిశా రిపోర్టర్ వంగేటి ప్రభాకర్ పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశ దరఖాస్తు గడువు పొడిగింపు

**రాయపర్తి ప్రభాతవార్త జనవరి21 రాయపర్తి**

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సీట్ల భర్తీకి నిర్వహించే దరఖాస్తు గడువు నేటితో ముగియనున్నది. తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు జనవరి 21 నుండి 25వ తారీకు వరకు దరఖాస్తు గడువును పొడిగించిన్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ సముద్రాల సరిత ఒక ప్రకటనలో తెలిపారు. గత నెల 11 నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయింది. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సీటు కావలసిన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరుతున్నారు. వచ్చేనెల ఫిబ్రవరి 22న ఎంట్రన్స్ ఎగ్జామ్ నిర్వహించినట్లు తెలిపారు.

## వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సకుటుంబ సమేతంగా దర్శించుకున్న జంగా.రాఘవరెడ్డి

**,కాజిపేట్ జనవరి21(ప్రభాతవార్త)**



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జంగా.రాఘవ రెడ్డి, కోడె మొక్కు చెల్లించి,స్వామివారికి,బద్ది పోచమ్మ అమ్మవారికి పూజలు చేశారు. జంగా.రాఘవ రెడ్డి,మాట్లాడుతూ,సమ్మక్కసారలమ్మ మహా జాతర ముందు సంప్రదాయం ప్రకారం ముందుగా రాజన్న స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీ. వేములవాడ రాజన్న క్షేత్రానికి కొత్త కళ తీసుకురావడానికి ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోంది. చరిత్రలో నిలిచిపోయే ఆలయాన్ని తీర్చిదిద్దుతున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా ఆలపూజారులు శాలువాతో సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనలు ఇచ్చారు.

## వ్యసనాలకు దూరం భవితకు బంగారు బాట ఫుడ్ సేఫ్టీ అధికారి మోనిక

**రాయపర్తి ప్రభాతవార్త జనవరి 21**

సాంఘిక సంక్షేమ పాఠశాల/కళాశాలలో నేడు 'స్ఫూర్తి' కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సరిత, ముఖ్య అతిథిగా హాజరైన ఫుడ్ సేఫ్టీ అధికారి మోనిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోనిక మాట్లాడుతూ, విద్యార్థులు మత్తు పదార్థాలు గంజాయి బారినపడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తు పదార్థాలు గంజాయి వంటి పదార్థాల ద్వారా మెదడు క్షీ ణిస్తుందని, దీంతోపాటు విద్య అభ్యసనకు అవరోధంగా మారుతుంది అన్నారు. వ్యక్తిత్వ వికాసం పై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా, గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సందేశం అందించారు. క్రమశిక్షణతో కూడిన జీవన విధానం విద్యార్థుల విజయానికి పునాది అవుతుందని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ ఎస్. సరిత మాట్లాడుతూ, విద్యార్థుల్లో క్రమశిక్షణను పెంపొందించే విధంగా పాఠశాల/కళాశాల యాజమాన్యం ఎల్లప్పుడూ పర్యవేక్షణ చేస్తూ, వారి సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా, అవసరమైన విద్యార్థులకు కలెక్టర్ కార్యాలయం నుండి వచ్చిన దుప్పట్లను (బ్లాంకెట్లు) ముఖ్య అతిథి ఫుడ్ సేఫ్టీ అధికారి మోనిక, ప్రిన్సిపల్ సరిత విద్యార్థులకు అందజేశారు.

## హసన్ పర్తి లో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

**హసన్ పర్తి, జనవరి 21, ప్రభాతవార్త.**



హసన్ పర్తి మండల కేంద్రంలో బుధవారం మార్కండేయ జయంతి ఉత్సవాలను మార్కండేయ స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా నగర మేయర్ గుండు సుధారాణి, స్థానిక ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు తో కలిసి పాల్గొన్నారు. ఉదయం పద్మశాలి కులస్తులు మార్కండేయ దేవాలయాన్ని అత్యంత సుందరంగా పూలమాలలతో అలంకరించి పూజలు నిర్వహించారు. మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజులను అత్యంత గౌరవంగా వేదోచరణల మధ్య స్వాగతించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పద్మశాలి కుల బాంధవులు మార్కండేయ జయంతి ఉత్సవాలను ఎంత ఘనంగా నిర్వహించుకోవడం వారి ఐక్యతకు నిదర్శనమని కొనియాడారు. రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంతో పద్మశాలీల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, కనుపర్తి కిరణ్ , ఆరెల్లి వెంకటస్వామి, వీసం సురేందర్ రెడ్డి, చకిలం రాజేశ్వరరావు, పద్మశాలి కుల బాంధవులు కేదాసి రాకేష్, సత్యూరి సంతోష్, దీకొండ బిక్షపతి, అనుమండ్ల సాగర్, గడ్డం సత్యనారాయణ, పోరండ్ల శ్రీకాంత్, గడ్డం వెంకటేశ్వర్లు, ఇన్సూరెన్స్ వెంకటేశ్వర్లు, గొర్రె కిరణ్, తదితరులు పాల్గొన్నారు.